నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | ఆగస్టు 24. 2024 | www.navatelangana.com

నేడు ప్రకృతి వైద్యంపై అవగాహన సదస్సు



నవతెలంగాణ- మహమ్మదాబాద్

జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్, గాంధీ గ్లోబల్ యోగ విద్యాలయ ఆధ్వర్యంలో, క్రాస్ గార్డెన్లో శనివారం జరిగే ప్రకృతి వైద్యం సదస్సును ఉమ్మడి గండేడ్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏటీఆర్ పాం శాలలో ప్రకృతి వైద్యం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రకృతి వైద్య నిపుణులు కే వై రామచంద్రరావు,ఎస్.వి పద్మచే అవగాహన సదస్సు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్నికి ఉమ్మడి గన్నేరు మండల ప్రజలు పాల్గొన విజయవంతం చేయాలని అన్నారు.

నేడు చిరుధాన్యాలపై ఆరోగ్య సదస్సు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ ఫంక్షన్ హాలులో శనివారం చిరుధాన్యాల వాడకం ఆరోగ్య అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు గాంధీ గ్లోబల్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి సదస్సుకు రావాలని ఆహ్వానించారు.ఆరోగ్యానికి చిరునామాగా చిరుధాన్యాలు మారాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్తుల కంటే ఎక్కువ విలువవైనది ఆరోగ్యమేనని అలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న గాంధీ గ్లోబల్ అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యేఅభినందించారు.ప్రకృతి వైద్యం పైన చిరుధాన్యాల పైన రేపు మహబూబ్ నగర్ ప్రజలకు కల్పిస్తున్న అవగాహన చాలా మంచి కార్యక్రమం అని ఆయన అన్నారు. అనంతరం గాంధీ గ్లోబల్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ప్రభాకర్, మహబూబ్ నగర్ జిల్లా బాధ్యులు ప్రభాకర్, అన్సారీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పాత ద్విపాలు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయండి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

పట్టణంలోని విద్యుత్ దీపాల పరిరక్షణ, పాత వాటి స్థానంలో నూతన విద్యుత్ దీపాల ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అధికారులకు ఆదేశించారు.శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశంలో అధికా రులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ మాట్లా డుతూ అవసరం ఉన్న చోట ట్రాన్స్‌ఫార్మర్ లను ఏర్పాటు చేయించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టణంలో ఎక్కడ ఏ కొరత ఉన్నా అధికా రుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..తక్షణ పరిష్కారాని కోసం మనమంతా కలసి పనిచేద్దామని తెలిపారు.సమీక్షా సమావేశంలో" మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు ఎన్ని పాల్గొన్నారు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- టీజీసీపీఎస్ ఇయూ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ



నవ తెలంగాణ-మహబూబ్ నగర్

ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తర్వాత జీవనానికి ఉపయోగ పడే పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని టీజీసీపీఎస్ఇయు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. శుక్రవారం పోరాట బ్లాక్ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్. విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుకునే సువర్ణ అవకాశాన్ని కాలరాస్తూ.. కనీసం ఉద్యోగులతో గానీ ఉద్యోగ సంఘాలతో గాని చర్చించకుండా నిరంకుశ ధోరణితో ఉన్నారని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం ఆగస్టు 23, 2014 న జివో 28 తీస్తూ మేము సి.పి.ఎస్. విధానంలోనే కొనసాగుతామని దాదాపు రెండు లక్షల పై చిలుకు ఉద్యోగులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత లేకుండా నట్టేట ముంచిందని తో చేసుకున్న జివో నంబర్ 28 ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టు 23 ను ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిటి చీకటి దినంగా బావించి శుక్రవారం మహబుబ్ నగర్ జిల్లా తో పాటు రాష్ట్రంలోని 31 జిల్లాలలోని సీపీయస్ ఉద్యోగ ఉపాధ్యాయులు జివో నంబర్ 28 ప్రతులను దహనం చేసి సీపీయస్ పట్ల వున్న వ్యతిరేకతను తెలుపుతున్నట్లు వారు వెల్లడించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యస్. బాలస్వామి ప్రధాన కార్యదర్శి కె.యం. చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా బాధ్యులు మల్లేష్, ఆంజనేయులు, విజయ్, ఖాదర్,సందీప్,వెంకటేష్, రామానాయుడు,వజ్రకుమార్,సరస్వతి,గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ -రాజాపూర్

రాజాపూర్ మండలంలో కల్లేపల్లికి గ్రామపంచాయతీలోని ఫల్గుమీది తండాకు చెందిన.కేతవత్ నర్సింహా నాయక్ కూతురు మౌనిక వివాహానికి రూ.10 వేల,అగ్రహారం పొట్లపల్లికి గ్రామానికి చెందిన ఎర్రల రంగమ్మ కూతురు నీరజ వివాహానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. .ఈ కార్యక్రమంలో రఘునందన్, రాంగోపాల్, మోహన్, పరమేష్, మున్న, శంకర్, రవి, బిచ్చు, సోంలా, వినోద్ తండా వాస్తవ్యులు ,దీక్ష భారత రెడ్డి, శ్రీరాములు, నారాయణరెడ్డి, ఖదీర్, సుధాకర్, యాదగిరి, మహేష్, శేఖర్, రవి, చెన్నయ్య, నరసింహులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పై లైంగిక దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ - మహబూబ్ నగర్

కలకత్తా రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలో శిక్షణ పొందుతున్న డాక్టర్ పై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా, టిపిఎస్ కే సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ, తెలంగాణ ప్రజా సంస్కృతి కేంద్రం జిల్లా కార్యదర్శి బి కురుమూర్తి మాట్లాడుతూ కలకత్తా లో లైంగిక దాడి చేసి డాక్టర్ చంపేసిన ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు అభ్యుదయ వాదులు తీవ్రంగా ఖండించాని ఆర్.జి.కర్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ మరియు ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్,నాయకులు ఈశ్వర్, టిపిఎస్కే నాయకులు ఎన్. బాలచంద్రుడు, పి. కురుమయ్య ఐద్వా పట్టణ నాయకురాలు సుమిత్ర, అంజమ్మ , కృష్ణవేణి సుజాత, జ్యోతి నాగలక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రవి కుటుంబానికి రూ.50 లక్షలు చెల్లించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



అడ్డాకుల మండలంలోని కాటవరం గ్రామంలో విద్యుత్ మరమ్మత్తుల చేస్తుండగా విద్యుత్ షాక్కుకు గురై స్తంభం పైనుంచి కింద పడి చనిపోయిన మునగల శెట్టి రవి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఔట్సోర్సింగ్ వర్కర్ 27సం వత్సరాలు, అడ్డాకుల మండల కేంద్రం కు చెందిన రవి. విద్యుత్ మరమ్మతులు చేస్తూ షాక్ తో చనిపోవడం బాధాకరమన్నారు. కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహకారం అందించాలని ఆయన డిమాండ్ చేసింది. మునగల శెట్టి రవి తండ్రి యెసోప్ గత 12 ఏళ్లుగా విద్యుత్ సంస్థలో ఔట్సోర్సింగ్ వర్కర్ గా పనిచేస్తున్నాడని వారు ముగ్గురు అన్నదమ్ములు. ఈయన పెద్దవాడు ఇతనిపైనే కుటుంబం మొత్తం ఆధారపడే జీవిస్తుందని తెలిపారు. అతనికి భార్య సుమలత (నెలనర 45 రోజులు)బాబు ఉన్నాడన్నారు. ఆయన మరణంతో కుటుంబం దిక్కులేనిదైందని, విద్యుత్ సంస్థ నుంచి 50 లక్షల ఆర్థిక సాయం అందిం చాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ఉన్న రవి మృతదేహానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. గోపాల్ సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రవి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ తక్షణమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.



వడ్డెరల బతుకులు మారేదెన్నడు?

> కర్నాటక రాష్ట్రంలో వెట్టి చాకిరి చేస్తున్న మమ్ములను విముక్తి చేసి స్వరాష్ట్రం పంపితే ఇక్కడ మట్టి మనుషులుగా జీవిస్తున్నాం.రాళ్లు పగలగొడితే... నోటిగుండా రక్తం పడుతోంది. పొద్దస్తమానం పని చేస్తే ఒళ్లంతా గుల్లవుతోంది. ఒంట్లో సత్తువ లేకుండా పోతుంది. మా తాతలు తండ్రుల నుండి ఇదే వృత్తిని చేసుకుంటున్నాం. ఏడాదిలో ఆరు నెలలే పని ఉంటుంది. అక్షరం ముక్కరాని మాదగ్గరకు ఎలక్షన్‌ల ముందు ఓట్ల కోసం వచ్చి హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత మోహం చాటేస్తారు. క్యాంపు కార్యాలయం దగ్గరకు పోయి కలిస్తే... ఇక్కడ 50 ఏళ్ల నుండి నివాసం ఉంటున్న వారికే సొంతిళ్లు గతి లేదు. నిన్న గాక మొన్న వచ్చిన వారికి ఇల్లు కావాలని ఎలా అడుగుతారని రుసరుస లాడుతున్నారు. కొండలు, శిఖం భూముల్లోనే నివాసం ఉంటూ.. పాములు, తేళ్లు కరిచి చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంచార జాతులుగా ఉన్న మాకు ఆవాసాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని రాతిని పగల గొట్టి ఇంటి నిర్మాణానికి రాళ్లను ఇచ్చే వడ్డెరులు కోరుతున్నారు.

- నడ్డి విరుగుతున్న వడ్డెర బతుకులు
- ఏడాదిలో ఆరునెలలే ఉపాధి
- అందని ప్రభుత్వ సహాయం
- ఇంటి జాగా లేక గుట్టల మధ్య, బస్టాండ్‌ల దగ్గర టెంట్లలో ఆవాసం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం లక్షా 50 వేల మంది ఉన్నారు. వీరు ఎస్సీ,ఎస్టీల కంటే కడు పేదరికం అనుభవిస్తున్నారు.వీరికి సాగు భూములు ఏమోగాని కనీసం సొంతింటికోసం జాగా కూడా లేదు. ఇప్పటివరకు వీరికి అక్షరజ్ఞానం లేదు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోతీనగర్‌లో 122 సర్వేనెంబరులో 73 కుటుంబాలుంటాయి. వీరు ఎక్కడ ఉపాధి ఉంటే అక్కడ కూలీపనులకు పోతారు.అల్లీపూర్, హన్వాడ, వీరన్నపేట, ఊరుకోండ, తదితర ప్రాంతాలలో పనిచేసి పొట్ట గడుపుకుంటున్నారు.ఇక్కడ పనులు లేక దశాబ్దకాలాం పాటు పక్క రాష్ట్రం కర్నాటకలో పనిచేశారు. అక్కడి ప్రభుత్వం వీరు చేస్తున్న రాయి పగుల గొట్టె పనులకు చలించి వీరిని తీసుకెళ్లిన గుత్తెదారు వెట్టి నుంచి విముక్తి చేసి తెలంగాణకు పంపారు.ఇక్కడ వారి బతుకులు దయనీయంగా మారాయి. సంచార జీవితం గడుపుతున్న వీరికి కనీసం ఉండ టానికి ఇళ్లు లేదు.సాగు భూమి మొదలే లేదు. స్వరాష్ట్రంలో ఆధార్ కార్డు, ఓటరు కార్డు తప్ప ఇతర ఏటువంటి ఆసరా లేదు. అనేక సార్లు ఎమ్మెల్యేలు,ఎంపీలను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు.అయినా ఫలితం లేదు. ఇప్పటికైనా తమ బతుకులు చూసి స్వంత ఇంటి నిర్మాణం చేసి ఇవ్వగలని కోరుతున్నారు.

బతుకులు దయనీయం

జిల్లా కేంద్రంలోని మోతీ నగర్‌లో వడ్డెర బతుకులు దయనీయంగా ఉన్నాయి.222 సర్వేనెంబరులో గుడిసెలు వేసుకున్నారు. కవర్లు, పిండి సంచులతో గుడిసెలు తయారు చేసుకుంటున్నారు. వాన వస్తే...రాత్రంగా జాగారమే. ముఖ్యంగా బాలింతలు, వృద్ధులు, చంటిపిల్లలు వారు పడే కష్టాలు వర్ణనాతీతం. గుడిసెల్లోకి వర్షం నీరు వచ్చి చేరుతోంది. తినే తిండి, బియ్యం, బట్టలు తడిసి మద్దవుతున్నాయి. ఇంతఘోరంగా ఉండే వడ్డెర బతుకులను బాగు చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.

మేము మనుషులమే

మేము మనుషులమే.వడ్డెరులు అనగానే జంతువులకంటే హీనంగా చూస్తున్నారు. ముఖ్యంగా మాకు ఆవాసాలు లేక ఊరూర తిరుగుతున్నాము. మాకు తిండి లేదు. ఉపాధి లేదు. ఇండే ఇళ్లు లేదు.

ఉమ వడ్డెర మహిళ మహబూబ్‌నగర్



ఓట్లకే పనికి వస్తున్నాం

మేము ఓటేయడానికి తప్ప మరేదానికి పనికి రావడం లేదు. ముఖ్యంగా రాళ్లు కొట్టి బతికే మా పిల్లలు సైతం చదువుకు దూరం అవుతున్నాం. ఓటరు కార్డు, ఆధార్ కార్డు ఇచ్చిన మాకు ఇళ్లు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలి.

అఖిల,వడ్డెర మహిళ, మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు మళ్లీ మంచి రోజులు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రం లో ఇప్పుడు మంచి రోజులు వచ్చాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్వాడ మండలానికి చెందిన 100 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్దిదారులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో చెక్కులను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు ఎంతో కృషి చేస్తున్నామన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజలకు అందించే ఉచిత పథకాలు అందిస్తూ, పేదల ఆత్మ గౌరవం పెంపొందిస్తున్నామని, మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం ఇంకా సులభతరం చేయుటకు ఈ మధ్యనే కొత్తగా 1000 బస్సులు పెంచానామని, రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువ బస్సులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది అని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్, బుద్ధారం సుధాకర్ రెడ్డి, నవనీత,శారద,జి. నర్సింహులు, యాదిరెడ్డి, రామకృష్ణ, యాదన్న యాదవ్, రామకృష్ణ, వెంకటాద్రి, వెంకటయ్య,బొట్టుశ్రీను, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఖాతాలో మహబూబ్ నగర్ డీసీసీబీ

-మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తన ఖాతాలో వేసుకున్నది. శుక్రవారం నిజాం పాషా అనారోగ్య కారణాల చేత రాజీనామా చేయడంతో కొత్త చైర్మన్ గ కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వహణ అధికారి టైటస్ పాల్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే ఒకటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ డైరెక్టర్ల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. అనంతరం ఎమ్మెల్యేలు జి మధుసూదన్ రెడ్డి వాకటి శ్రీహరి మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన చైర్మన్ కు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సభలలో రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ 100శాతం నెరవేరుస్తుందని తెలిపారు. కొన్ని సాంకేతిక కారణాల చేత రుణమాఫీ కానీ రైతుల సమస్యలను ఎమ్మెల్యేలుగా మా భుజస్కందాలపై వేసుకొని పరిష్కరిస్తామన్నారు. రైతులెవరు ఆందోళన చెందోద్దని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ పై చేస్తున్న ధర్నాలో రైతులు పాల్గొనడం లేదని, ఇది కేవలం ఒక రాజకీయ ధర్నా గానే ఉందని ఎద్దేవా చేశారు.డీసీసీబీ ద్వారా రైతులకు మరింత చేరువై అండగా ఉంటామని తెలిపారు. ఆఖరి రైతుకు కూడా రుణమాఫీ చేసే బాధ్యత మాది అనే వారు రైతులకు హామీఇచ్చారు. కొత్త చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా మాజీ చైర్మన్ ఎంతో రుణపడి ఉంటానని తాను రాజీనామా చేయడం వలన నాకు ఈ పదవి దక్కిందని వారు తెలిపారు.ఈ ఎన్నికలు ఒక్క మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి మాత్రమే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా అయిందని, మరెవరు పోటీ పడలేదని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

మున్సిపల్ కార్మికులకు 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య



నవతెలంగాణ - జడ్చర్ల

మున్సిపల్ శానిటేషన్ విభాగం కార్మికు లకు 8 గంటల పని దినాన్ని అమలు చేయాలి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మున్సిపల్ శానిటేషన్ విభాగం కార్మికులకు 8 గంటల పని దినాన్ని అమలు చేయాలనీ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య శుక్రవారం జడ్చర్ల మున్సిపల్ శానిటేషన్ విభాగం కార్మికులు 10 గంటలకు విధుల ముగించిన అనంతరం సమస్యల పరిష్కారం కోసమై సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, మున్సిపల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్,కార్మికులతో కలిసి, నేతాజీ చౌరస్తా నుండి భీమయ్య హోటల్ వరకు ర్యాలీగా చేశారు. కార్మికులు రోడ్డు పైకి వచ్చి నిరసన తెలిపే అటువంటి పరిస్థితి ఎందుకొచ్చిందో, ఎవరి నిర్లక్ష్యం వలన కార్మికులు ఇలా ధర్నాలు చేసేవరకు వచ్చింది అని ఆలోచించడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు, పట్టణ ఉపాధ్యక్షుడు, ఆర్గనై జింగ్ సెక్రటరీ కోశాధికారి, ఆకుల వెంకటేష్, గిద్దా శంకర్,కేశవులు,విజయ్, కృష్ణ,లు మాట్లా డుతూ ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారమే, కార్మిక చట్టాల ప్రకారమే, రిజిస్ట్రేషన్ అయినటు వంటి మా సంఘం యొక్క నిబంధనల, సలహా సూచన మేరకే ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు మేము పనిచేసే టువంటి సంస్థకు, మా యొక్క హక్కుల గురించి, సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వాలని, ఉంది కాబట్టే కమిషనర్‌కి మేము వినతిపత్రం ఇచ్చి మా సమస్యల పట్ల అడిగె హక్కును ఉంది కాబట్టి, గత నెల వినతి పత్రం ఇచ్చిన 15 రోజుల తర్వాత మా యొక్క దశల వారి పోరాటాలు చేస్తూ నిరసన తెలుపుతున్నా మన్నారు. కార్యక్ర మంలో కార్మికులు విద్యాసాగర్,యాదయ్య,, రమేష్, శివమ్మ, శ్యామల, నర్సమ్మ లక్ష్మమ్మ భీమమ్మ, బాలమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ముస్లింల ఆరాధ్యమైన మహ్మద్ ప్రవక్త (స.అస)పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని పలు ముస్లిం సంఘాల ప్రతినిధులు అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలం గాణ చౌరస్తాలో మిల్లీ మహాజ్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ధర్నా నిర్వహించారు. ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్తపై రాంగిరి మహారాజ్ చేసిన అనుచితవ్యాఖ్యల పట్ల ముస్లిం సమాజం తీవ్రంగా నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో మతాల మధ్య విద్వేషాలు రేకెత్తించడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మహ్మద్ ప్రవక్తపై అను చిత వ్యాఖ్యలు చేసిన రాంగిరి మహా రాజ్ ను వెంటనే అరెస్టు చేసి కఠి నంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం రాష్ట్రపతికి రాసిన లేఖను జిల్లా అదనపు కలెక్టర్ కు అందజేశారు. ధర్నాలో మిల్లీ మహాజ్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్ పాషా, కన్వీనర్ తఖీ హుస్సేన్,కోకన్వీనర్లు హాఫిజ్ ఇద్రీస్, ఖుద్దుస్ బేగ్ , ఎంఐఎం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాది, నాయకులు సాదతుల్లా హుస్సేని, ఆఫ్రోజ్ షా, ముజంబిల్, మహె బూబ్, అబ్దుల్లా సున్నీ, జహంగీర్ బాబా, మోయిజ్ పాల్గొన్నారు.

క్రీడా పాలసీతో క్రీడాకారులకు మహర్దశ

- తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, ఉమ్మడి జిల్లా ఖోఖో అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్
- జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదు



నవతెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే క్రీడా పాలసీతో తెలంగాణ రాష్ట్రంలోని క్రీడలకు క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు రానుందని, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, ఉమ్మడి జిల్లా ఖోఖో అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో శుక్రవారం జరిగిన ఉమ్మడి జిల్లా కోకో అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదని, ప్రోత్సాహం అందిస్తే రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో, రాణిస్తారని అన్నారు. ఖోఖో క్రీడకు సంబంధించి ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి లో రాణించడం జిల్లాకు గర్వకారణమన్నారు. భవిష్య త్తులో కూడా క్రీడలకు తన వంతు సహాయ సహకా రాలు అందిస్తానని అన్నారు రాబోయే రోజుల్లో జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉబేదుల్లా కొత్వాల్ ను సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జీఎ.విలియం సీని యర్ ఉపాధ్యక్షులు గోపాలం, శ్రీనివాస్ బాలరాజు, నిరంజన్, నిరంజన్‌యాదవ్, రమేష్, మోగులాల్ , ఆనంద్, వెంకటేష్ తులసి, రూప, నీలాబాయి ఉమ్మడి జిల్లా వివిధ తాలూకాల ప్రతినిధులు పాల్గొన్నారు.

50 ఏళ్ల పోరాట, ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

50 ఏళ్ల పోరాట, ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదాం రాష్ట్ర అధ్యక్షులు పెద్దంటి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శాంతినికేతన్ జూనియర్ కళాశాలలో లో సదస్సు నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షతపీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మధు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం వరవడిలో, భారతదేశ రాజకీయ రంగానికి ప్రకంపనాలు సృష్టించిన నక్సల్బరీ శ్రీకాకుళం గోదావరి లోయ రైతాంగ పోరాటాలు ప్రజల విముక్తి బాటను పరికరించాయి. వర్గ పోరాటం సాగాల్సిన ఆవశ్యకత దాటి చెప్పాయి. పీడితులు, తాడితుల పోరాట మార్గాన్ని మరోసారి నిర్దేశించాయి.అలాగే ఫ్రాన్స్ విద్యార్థి పోరాటం, వియత్నాం లో సాగిన విముక్తి పోరాటంలో విద్యార్థి కెరటాలు చేసిన సాహసాలు లాటిన్ అమెరికాలో ఎర్నెస్టో చేగువేరా సాహసోపేత త్యాగం ఇవన్నీ రాజకీయ యువానిక మీద ఇంద్రధనస్సులను చూపించాయి. వెలుగు జీవలను కురిపించాయన్నారు.సామాజిక హక్కులను ప్రజాస్వామిక విప్లవ సేవను అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం,జిల్లానాయకులు రాకేష్, చెన్న కేశవలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | ఆగస్టు 24. 2024 | www.navatelangana.com

నీరు, కరెంటు సరఫరాలో అంతరాయం

• అఖిలపక్ష ఐక్యవేది జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణంలో ఐదు రోజులుగా తాగునీరు కరెంటు సరఫరాలో తీవ్ర అంతరాయం కలుగుతుందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీటిని విడుదల చేయడంలో అధికారులను ప్రశ్నిస్తే ఏవేవో కారణాలు చెబుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఎండాకాలంలో మాత్రమే ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి ఉండేదని తెలిపారు. కానీ భారీ వర్షాలతో భారీ వరదలతో జూరాల నుండి శ్రీశైలం వరకు చెప్పలేనంత నీరు వృధాగా పోతుందన్నారు. రామన్ పాడు నుండి వనపర్తి వరకు లోపం ఎక్కడ ఉందో, ఏది సరిచేయాలో చెప్పకుండా ఐదు రోజుల తర్వాత ఫోటోలు దిగి సమస్య పరిష్కరించాలంటూ మాట్లాడే అవగాహన లేని నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. వెంటనే రామన్ పాడు మంచినీటి సరఫరాను పునరుద్ధరించి వాటిలో ఉన్న లోపాలను సరిజేసి ప్రజలకు ఉన్న కష్టాలను తీర్చాలని, అలాగే కరెంటు కోతలను అరికట్టాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు.

నీటి సమస్యను తీర్చండి

• విన్నవించినా ఫలితం లేదు
• కలెక్టర్ స్పందించాలని వేడుకోలు..

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో గత ఐదు రోజుల నుండి ఇండ్లలో నీటి సమస్య తీవ్రమైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఇండ్లలో త్రాగడానికి నీళ్ళు లేవని సంబంధిత మిషన్ భగీరథ అధికారులతో ఎన్ని సార్లు విన్నవించినా పలితం మాత్రం శూన్యంగా మిగిలిందని వాపోతున్నారు. దినరోజు బిందెలతో మోసుకొని గడుపుతున్నమంటు వెల్లడిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారుల ద్వారా నీటి ఎద్దడిని తీర్చాలని కోరుతున్నారు.

మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ -వీపనగండ్ల

ఉమ్మడి జిల్లా డీసీసీబీ జిల్లా చైర్మన్‌గా మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఈసందర్భంగా మహబూబ్‌నగర్ కార్యాలయంలో గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గ్రామస్తులు మేకల సురేంద్రబాబు, క్యాతం శేఖర్ యాదవ్,,ముంత బిచ్చన్న యాదవ్, తిరుపతయ్య యాదవ్, రాముడు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి , శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన నాయకులు

• ఘనంగా సత్కరించిన వడ్డే రాములు

నవతెలంగాణ - మదనాపురం



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఎంపికైన నేపత్యంలో శుక్రవారం మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వ కంగా ఆయనను కలిశారు.ఈ సంద ర్భంగా వడ్డే రాములు అధ్వర్యంలో నాయకులు శాలువాలతో విష్ణువర్ధన్ రెడ్డిని సత్కరించి పుష్పగుచ్చం అందించారు.అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం లిఫ్ట్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి ఉన్నారు.

మహిళల భద్రత కోసమే షీ టీమ్స్

• వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
• జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ వనపర్తి



మహిళల భద్రత కోసమే షీ టీమ్స్‌ను పోలీసు శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌అన్నారు. వనపర్తి జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నమెంట్ డిగ్రీ మహిళా కళాశాలలో విద్యార్థి నులకు అవగాహనా సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, వైస్‌ప్రిన్సిపల్ రామరాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ అవగాహనా సదస్సుల ద్వారా బాలికలు, మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, లైంగిక దాడులు , యాంటీ ర్యాగింగ్ , ఆత్మహత్యలు, సైబర్ క్రైమ్స్ ,అప్లికేషన్ మరియు బాలికల అక్రమ రవాణా పైన అవగాహనా కల్పిస్తున్నామని అన్నారు . మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాల పై అవగాహన కల్పించారు. అదే విధంగా తెలంగాణా రాష్ట్ర పోలీస్ శాఖ ప్రత్యేకంగా మహిళ భద్రత కోసం ప్రతి సబ్ డివిజన్ పరిధిలో షీ టీమ్స్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా లోని షీ టీమ్స్ విభాగాలు మహిళలు మరియు విద్యార్థులకు రక్షణ కవచంగా నిలుస్తూన్నాయని ఆపద సమయంలో విద్యార్థులకు రక్షణ కల్పించాలనే ప్రధమ ధేయం తో షీ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఒకవేళ ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు గాని తెలిసిన వ్యక్తులు ఆకతాయి చేష్టలు చేస్తే పోలీస్ వారి దృష్టికి తీకురావాలని తెలిపారు. ఆపద సమయంలో డయల్ 100 , షీ టీమ్ వనపర్తి జిల్లా వారి నెంబరుకు 6303923211 సంప్రదించాలని లేదా వ్యాట్సాప్ మెసేజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో జయన్న, రామరాజు, షీ టీమ్ సిబ్బంది, వనపర్తి జిల్లా గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్,మంజుల, రూప, సైబర్ కానిస్టేబుల్ రవీంద్రబాబు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్మశాన వాటిక సర్వే

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని మూడో వార్డు నందు గల ఓ వర్గానికి చెందిన స్మశాన వాటిక సర్వేను గురువారం ఉదయం జిల్లా సర్వేర్లు ,మండల రెవెన్యూ అధికారులు, సంయుక్తంగా సర్వే కార్యక్రమం నిర్వహించారు., ఇట్టి స్థలానికి సంబంధించి కొన్ని రోజుల క్రితం సమాధులను చదును చేశారని సమాధుల స్మశాన వాటిక చెందిన వారు స్థానిక, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనితో జిల్లా అధికారులు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఇట్టి స్థలాన్ని శుక్రవారం ఉదయం సర్వేర్లు, రెవెన్యూ , వక్ఫ్ బోర్డ్ అధికారులు,పోలీస్ సిబ్బందితో గురువారం ఉదయం సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నుండి ప్రత్యేక సర్వేర్, మరియు మండల తహసీల్దారు, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సమక్షంలో రికార్డులో ఉన్న దాని ప్రకారం, నక్ష ప్రకారం సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేసే కార్యక్రమం నిర్వహించారు. సర్వేనెంబర్ 517 లో గల స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేసి గుర్తుగా రాళ్ళను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇటి స్థలంలో దక్షిణం బాగంలో పెద్ద కాలువ ఉండేదని, దాని ఎక్కడ ఉందని, సర్వే నంబర్ 2 నందు రెండు గంటల భూమి ఉందని స్మశాన వాటిక వారు కోరగా అందుకు సంబంధించి కాలక్రమంలో పూడుకపోయి ఉండవచని 8 ఫీట్లు ఉంటుందని గుర్తు పెట్టడం జరిగింది. అయితే ఇట్టి సర్వే నంబర్ లో సబ్ విజన్ రికార్డు నమోదు చేయకపోవడంతో కొంత అధికారులు గందరగోళానికి గురయ్యారు.అయితే ఇట్టి స్థలానికి తూర్పు భాగంలో రోడ్డు ఉందని సర్వేనెంబర్ 2లో కొంత స్థలం రెండు గుంటల స్థలం చూపించమని స్మశాన వాటికకు చెందినవారు అధికారుల కోరగా అందుకు సంబంధించిన రెవెన్యూ రికార్డులో చూపించకపోవడంతో ఇరు వర్గాల మధ్య కొంత వాదనలు జరిగినాయి, దీనితో స్మశాన వాటికకు సంబంధించిన వారు గతంలో 2017లో చేసిన సర్వే, ఉన్న పత్రాలను తీసుకొని వచ్చి మండల తాసిల్దార్ కు చూయించడంతో వాటిలో 3 సర్వేనెంబర్ లో రెండు గంటల భూమిని ఉన్నట్లు అట్టి పత్రంలో ఉన్నది. అయితే రెవెన్యూ రికార్డులు లేకపోవడంతో కొంత గందరగోళం ఏర్పడింది. దీనితో ఇరువర్గాలను మండల తాసిల్దార్ రాజు శాంతింప చేసి స్మశాన వాటిక పక్కన గల పెద్ద వయసు ఉన్నవారు తో గతంలో ఉన్న బాట గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.కార్యక్రమం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగింది, కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజు, ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్,ఎస్సై నరేందర్ ,ఏఎస్ఐ బీచుపల్లి, హెడ్ కానిస్టేబుల్, అమర చింత ఎస్సై నరేష్ బందోబస్తు నిర్వహించారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వార్డు కౌన్సిలర్ అశ్విని కుమార్, జిల్లా సర్వేర్ నిర్మల, స్థానిక సర్వేర్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ సిరాజ్, సర్వర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రై డే కార్యమం జరుపాలి

• జ్వరాలు నమోదు అవుతున్న ప్రాంతాలలో ఫీవర్ సర్వే పకడ్బందీగా చేయాలి
• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ -వనపర్తి

శుక్రవారం డ్రై డే సందర్భంగా వనపర్తి మున్సిపాలిటీలోని 32వ వార్డు కేడిఆర్‌కాలని, చిన్నమందడి గ్రామం,సొలిపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. పాత ప్లాస్టిక్ సామాన్లు, టైర్లు, సీసాలు తదితర సామాన్లు ఆరుబయట గాని మిద్దె పైన పడేయటం వల్ల వాటిలో వర్షపు నీరు చేరి వారం రుజులు అలాగే ఉండిపోతే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు గుడ్లు పెట్టీ వ్యాప్తి చెందుతాయన్నారు. అందువల్ల ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి నిల్వ ఉన్న నీటిని పారబోయటం, పరిసరాలను శుభ్రం చేసుకోవడం జరగాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి ఇంట్లో ప్రతి శుక్రవారం స్వచ్ఛందంగా చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా వర్కర్లు, ఏ.ఎన్.యం, అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు అయిన ఇండ్లను సందర్శించి యజమానులతో మాట్లాడారు. చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిలువ ఉన్న స్వచ్ఛమైన నీటిలో డెంగ్యూ కారకమయ్యే దోమలు గుడ్లు పెడతాయి అందువల్ల



ఎక్కడ నిలువ నీరు వర్షపు నీరు ఉండకుండా పారవేయాలని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. జ్వరాలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో జ్వరం సర్వే నిర్వహించి రక్త నమూనాలు సేకరించి వ్యాధి లక్షణాలు కనుక్కోవాలని వైద్య అధికారులను ఆదేశించారు.సోలిపూర్ గ్రామంలో సరైన పారిశుధ్యం, డ్రై డే కార్యక్రమం సక్రమంగా నిర్వహించకపోవడం పై కలక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని వైద్య అధికారిని ఆదేశించారు.

క్రాప్ బుకింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దనందడి మండలం పామిరెడ్డి పల్లి శివారులో లక్ష్మణ్ గౌడ్ వ్యవసాయ పొలానికి వ్యవసాయ విస్తీర్ణాధికారి నిర్వహిస్తున్న క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని కలక్టర్ పరిశీలించారు. సకాలంలో క్రాప్ బుకింగ్ పకడ్బందీగా జరగాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడి పంట వివరాలు, రుణమాఫీ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలోనే బోధించాలి

శుక్రవారం పెద్దమందడి మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల, సాలిపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల, ఘనపూర్ మండలంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించడంతో పాటు విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థులతో పాఠ్య పుస్తకాలు చదివించారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యా మంలోనే బోధించాలని ఉపాధ్యాయులను సూచించారు. ఘనపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో వంటగది, వంట సరుకులు పరిశీలించారు. విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేసి సరుకు వచ్చిన ప్రతిసారి కమిటీ సభ్యుల సమక్షంలో తీసుకోవాలని, ఎన్ని వచ్చాయి, నాణ్యత పై సభ్యుల సంతకాలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో సమన్వయంతో పనిచేయాలని విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు బోధించి సకాలంలో పోర్షన్ పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.



ఘనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ఘనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో నమోదు అయిన జ్వరం కేసులు, ఎంతమందికి రక్త నమూనాలు సేకరించారు, సమస్యల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జ్వరం, వళ్ళు నొప్పులు వంటి లక్షణాలతో వచ్చే ప్రతి ఒక్కరికీ రక్త నమూనాలు తీసుకొని పరీక్షించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఘనపూర్ మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, వైద్యశాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్ పాండు నాయక్, పెద్దమందడి ఎంపీడీఓ సద్గుణ, కౌన్సలర్లు, ఆశా అంగన్వాడీలు ఉన్నారు.

మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి : కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు కొంగొత్త ఉపాధి అవకాశాలు కల్పించాల ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శక్తి పై గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని స్వయం సహాయ మహిళా సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు సేవా రంగంలో పనిచేసే విధంగా కొత్త కొత్త వ్యాపారాల అకాశాలు కల్పించాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు. పట్టణంలో క్యాంటీన్ ఏర్పాటు, పిజా హట్, మహిళలకు మోడ్రన్ జిమ్, స్పోర్ట్స్ షాప్, బ్యూటీ పార్లర్ హబ్ వంటివి నెలకొల్పేవిధంగా ఆసక్తిని కలిగించి అందుకు అవసరమైన అవసరమైన నైపుణ్య శిక్షణ ఇప్పించాలని సూచించారు. వనపర్తి పట్టణంలో మహిళా సాధికారతకు చాల అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి, డి.పి.యం అరుణ, అడిషనల్ డి.ఆర్.డి. ఒ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

నిజాం వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు షాహిద్ షోయబుల్లాఖాన్

• ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం డి జబ్బార్

నవతెలంగాణ వనపర్తి

నిజాం కాలంలోనే రాజులకు వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు షాహిద్ సోయాబుల్లాఖాన్ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం డి జబ్బార్ అన్నారు. "నేను దేశం కోసం మరణిస్తున్నందుకు నాతో పాటు మీరు సంతోషించాలి" అని చెప్పిన వీరుడు సోయాబుల్లాఖాన్ అని ఆయన కొనియాడారు. వనపర్తి జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ నగర్ లో పార్టీ కార్యాలయంలో సోయాబుల్లాఖాన్ 76 వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జబ్బార్ సోయాబు ల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. మరణశయ్య మీదినుండి తల్లి,దండ్రులకు, భార్యకు హితబోధ చేయడం అనేది వీరులకే సాధ్యమన్నారు. హైదరాబాద్ సంస్థా నంలోని దొరల,దేశ్ ముఖ్ ల, రజాకార్ల ఆగా డాలను,నిజాం నిరంకుశ పాలనను సవాల్ చేస్తూ నిప్పుకణి కల్లాంటి అక్షరాలతో నిజాం వెన్నులో వణకుపుట్టించిన ధీరుడు షహీద్ షోయబుల్లా ఖాన్ అన్నారు. హైదరాబాద్ విముక్తి కోసం ప్రాణాలనే పణంగా పెట్టిన తెలంగాణ నిప్పురవ్వ షోయబుల్లాఖాన్ ను నిజాం ప్రభుత్వం దారుణంగా హతమార్చిందన్నారు. 1920 అక్టోబర్ 17న ఖమ్మం జిల్లా సుబ్లేడ్ లో జన్మించాడు.తండ్రి .షోయబ్ బొంబాయిలో ఇంటర్మీడియట్ వరకు చదివి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి జర్నలిజంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు. తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. భూస్వాముల,దొరల,దేశ్ ముఖ్ ల రాక్షసత్వాన్ని ఎదురిస్తూ హైదరాబాద్ సంస్థానంలో రగల్ జెండాలు ఎత్తుకొని దోపిడి సాగదంటూ సామాన్యుడు సాయుధుడై సమరం సాగిస్తున్న



రోజులవి.సరిగ్గా అప్పుడే గుండెల నిండా ప్రజాస్వామ్య కాంక్షతో, దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో ఉస్మానియా క్యాంపస్ నుంచి షోయబుల్లా ఖాన్ డిగ్రీ పట్టా చేతపట్టుకొని బయట కొచ్చాడు.షోయాబుల్లాఖాన్‌కు అజ్ఞాత వ్యక్తుల నుండి బెదిరింపు లేఖలు రాసాగాయి.ఆ బెదిరింపులను ఆయన ఏ మాత్రం ఖాతరు చేయలేదు. చివరకు రయ్యత్ పత్రిక కూడా పాలక వర్గాల ఆగ్రహానికి గురై మూతపడింది. ఆయన అధైర్య పడలేదు. ప్రజల పక్షంగా నిరంకుశ పాలకుల వీరీద పోరాటం సాగించాల్సిందేనని షోయా బుల్లా ఖాన్ నిశ్చయించుకున్నాడు.స్వయంగా జాతీయ పత్రికను ఆరంభించడానికి పూను కున్నా డు.తల్లి,భార్యలపై ఉన్న నగలు అమ్మి రామకృష్ణారావు ఇళ్ళు అద్దెకు తీసుకుని ఇమ్రోజ్ అనే ఉర్దూ దినపత్రికను ప్రారంభించాడు.ఇమ్రోజ్ ప్రథమ సంచిక 1947 నవంబరు 15న విలువడింది.ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడ్తున్నా, ఇమ్రోజ్‌ను ప్రజల పత్రికగా తీర్చిదిద్దాడు.నిజాం నిరంకుశత్వం, ఉన్మాదుల మతదురహంకారం మీద తిరుగులేని సమరం కొనసాగించాడు. బుల్లెట్ల అయినా షోయబుల్లాఖాన్ తగ్గలేదు.సత్యాన్వేషణలో ప్రాణాలు పోవడం గర్వించదగ్గ విషయమన్నాడు. ఆగస్టు 22 అర్ధరాత్రి వరకు కాచిగూడ చౌరస్తాలోని ఇమ్రోజ్ పత్రిక ఆఫీసులో పని పూర్తి చేసుకుని నడుస్తూ లింగంపల్లిలోని తన ఇంటికి బయలు దేరారు షోయబుల్లాఖాన్,ఆయన బావమరిది ఇస్మా యిల్ ఖాన్.చప్పల్ బజార్ కు చేరగానే అకస్మాత్తుగా పది మంది నిజాం ప్రభుత్వ గూండాలు షోయబుల్లాఖాన్ పై విరుచుకుపడ్డారు.తన రాతలతో నిజాంకు,దొరలకు చెమటలు పట్టించిన ఆ ధీరుని చేతులను నరికేశారు.భయమంటే తెలియని ఆ గుండెలపైకి బుల్లెట్ల వర్షం కురిపించారు. అడ్డుకోబోయిన ఇస్మాయిల్ చేతులు నరికారు. తుపాకీ చప్పుళ్ల విని స్థానికులు బయటకురావడంతో దుండగులు పారిపోయారు.నెత్తుటి మడుగులో ఉన్న షోయబుల్లాఖాన్ ను ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు.రెండు గంటల తరువాత స్పృహలోకి వచ్చిన షోయబుల్లాఖాన్ "మరణం అనివార్యం, చావునుండి ఎవరు తప్పించుకోలేరు.ఆ మరణం ఒక మంచి లక్ష్యం కోసమైతే గర్వించాలి. నేను దేశం కోసం మరణిస్తున్నందుకు నాతో పాటు మీరు సంతోషించాలి" అని తల్లి, దండ్రులకు, భార్యకు చెప్పాడు.మిత్రులతో ఇమ్రోజ్ పత్రికను కొనసాగించాలని కోరాడు.ఇరవై ఎనిమిది సంవత్సరాల యుక్త వయస్సులోనే ఎంతో మనోధైర్యం, పరిణితి ప్రదర్శించాడు. దేశంలో భాగ కావాలని కోరు ఉదాత్తమైన భావాలు కలిగి ఉండ సాధారణమైన.అలాంటి త్యాగమూర్తుల సందేశం నేడు దేశానికి ఎంతో అవసరం.మత విశ్వాసాలకు అతీతంగా యువతీ,యువకులందరికి ఆయన ఆదర్శనీయుడు. దేశంలో ప్రస్తుతం మతోన్మాద శక్తులు పెట్రేగి లౌకిక ప్రజాస్వామిక విలువలను సవాల్ చేస్తున్నాయి. తెలంగాణలో షోయబుల్లాఖాన్ వర్ధంతి సందర్భాన్ని కూడా మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు మతోన్మాదులు వాడుకుంటున్నారు. కార్యక్రమంలో ఆవాస్ జిల్లా కార్యదర్శి కాజా, రైతు సంఘం కార్యదర్శి బాల్ రెడ్డి ,ఐద్వా ఉపాధ్యక్షురాలు ఉమా,ఆశన్న,వెంకటస్వామి, రవి,నవీను కాజా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మరణించిన పోలీస్‌కుటుంబాలకు చెక్కులందజేత



నవ తెలంగాణ- వనపర్తి

ఆకస్మికంగా మరణించిన సివిల్ హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన 8,00,000/- చెక్కును, రోడ్డు ప్రమాదం లో మరణించిన శివకుమార్ ఆర్‌పిసి 2806, కు పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ 5,10,00/- చేక్ ను, మరియు రోడ్డు ప్రమాదం లో చనిపోయిన సివిల్ పిసి 3195 బాలరాజు కుటుబానికి 1,00,000/- చెక్కు లను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్.,వారివారి కుటుంబాలకు చెక్కు లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మరణించిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ కుటుంబల స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా ఎస్పీ గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆర్ఐ శ్రీనివాస్, సెక్షన్ క్లర్క్ ప్రశాంత్ పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకకు ఎమ్మెల్యే హాజరు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన గొల్ల శ్రీనివాసులు యాదవ్ నూతన గృహ ప్రవేశ వేడుకకు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన ఇంట్లో పూజలు చేపట్టి మొక్కులు చెల్లించారు.అనంతరం శ్రీనివాసులు కుటుంబ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్న,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,డైరెక్టర్ శ్రీనివాసులు,నాయకులు వేమన్న, మనివర్ధన్ రెడ్డి,తోకల రవి, జయచందర్, బ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నవతెలంగాణ- పెబ్బేరు

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారంగా ప్రతి మున్సిపల్ కార్యాలయం లో అనధికార లే అవుట్, ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకై ఎల్ఆర్ఎస్ కాల్ సెంటర్ లను ఏర్పాటు చేయవలసింది గా ఆదేశించినట్లు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల దృశ్య పెబ్బేరు పురపాలక సంఘం లో అనధికార లే అవుట్, ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకై ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరుగింది అన్నారు. పెబ్బేరు పట్టణ ప్రజలు అనధికార లే అవుట్, ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకై మున్సిపల్ టోల్ ఫ్రీ నెంబర్ అయిన 7815957073, 7989123848 లను సంప్రదించాలని కమిషనర్ కోరారు.

సుంకులమ్మ ఆలయంలో షెడ్డు నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ- పెబ్బేరు

సుంకులమ్మ దేవి ఆలయ ప్రాంగనంలో షెడ్ నిర్మాణముకొరకు తమవొంతుగా 100000 లక్ష రూపాయలు ఇస్తామని సంబు కృష్ణయ్య శెట్టి, రామేశ్వర్ రెడ్డి ముందుకు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇచ్చిన ఆమె మేరకు శుక్రవారం మొత్తం అమౌంట్ నగదును కమిటీ వారికి అందించారు. సకాలంలో షెడ్ నిర్మాణానికి సహకరించిన సంబు కృష్ణయ్య శెట్టి, రామేశ్వర్ రెడ్డి కి గ్రామ ప్రజలు, కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఆ సుంకులమ్మ తల్లి ఆశీస్సులు మీ ఇరువురి కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. దాతల సహకారంతో సుంకులమ్మ దేవి గ్రామ దేవత ఆలయం నిర్మాణం పనులు తుది దశకు చేరుకున్నాయి.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యం ధికారి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వీధుల గుండా తిరిగి ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇండ్లలోని వాటర్ ట్యాంక్ లో తరచూ శుభ్రపరచుకుంటూ నీరు నిల్వకుండా చూడాలని అన్నారు. నీరు నిలువ వలన దోమలు ఈగలు వాలి విష జ్వరాలు సంభవించే ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెబ్బేరు పట్టణ పరిధిలోని 1 వ వార్డు అంబేద్కర్ నగర్ లో డ్రైడే ఫ్రైడే, సీజనల్ వ్యాదుల పైన అవగాహన నిర్వహించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమలు గుడ్లు పెట్టకుండా నీళ్ళు నిలువ ఉండకుండా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అదిశేషు, మేనేజర్ గణేష్ బాబు,అసిస్టంట్ ఇంజనీర్ చంద్ర శేఖర్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరినాథ్ రెడ్డి,జూనియర్ అసిస్టంట్ భూరణ్, హెల్త్ అసిస్టంట్ రాజశేఖర్, వార్డు ఆఫీసర్ లు ఉమావతి,శిరీష,రాములమ్మ,రుక్మిణీ, బాలీశ్వరమ్మ, సునీత,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్





కుమార్, ఆశవర్కర్ లు,పట్టణ ప్రజా ప్రతినిధులు, ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డ్రై డే కార్యక్రమం మున్సిపల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని నాలుగో వార్డు నందు సీజన్ వ్యాధులు గురించి వాటి ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు లోని మురుగు కాలువలను శుభ్రం చేయడం, నిలువ నీటిని పాలద్రోలడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ప్రజలు తమ ఇంటి పరిసర పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు, మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ మహేశ్వరి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు,ఆర్పీలు, మున్సిపల్ కార్మికులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | ఆగస్టు 24, 2024 | www.navatelangana.com

సాగునీరు సాధనకై ఉద్యమిద్దాం

• సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి జల్లాపురం సురేందర్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

వీరమనాయిని చెరువు సాగునీరు సాధనకై ఉద్యమిద్దమని సీపీఐ(ఎం) యన్మన్ బెట్ల గ్రామ కార్యదర్శి జల్లాపురం సురేందర్ అన్నారు. శుక్రవారం మండలంలో యన్మన్‌బెట్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యన్మన్‌బెట్ల గ్రామ పరిధిలో గల వీరమనాయిని చెరువుకు సాగునీరన్నది గత ఎన్నో ఏళ్ల కల. ఆ కల రైతుల పాలిట కన్నీటి కలగానే మిగిలిపోయిందన్నారు. మన గ్రామ రైతుల కోసం ఈనెల 27న తలపెట్టిన రిలే నిరాహార దీక్షలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మాలే కురుమయ్య గౌడ్, ఎల్లేని శ్రీకాంత్ రావు, బాలస్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కిడ్నీ రాళ్ళ సమస్యతో కోస్గి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వృద్ధుడికి శాస్త్ర చికిత్స చేసిన కొల్లాపూర్ గ్రామానికి చెందిన పి.కృష్ణయ్య కుమారుడు మాజీ కొల్లాపూర్ గ్రామ సర్పంచ్ గౌతమ్ గౌడ్ తమ్ముడు అయిన పి.రాజేష్ యురాలజిస్ట్ ఈ అరుదైన శాస్త్ర చికిత్సను విజయవంతంగా చేశారు. వివరాల్లోకి వెళ్తే కోస్గి గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధుడు వెంకటేష్ గత కొంతకాలంగా కిడ్నీలో రాళ్ళ సమస్యతో బాధపడుతున్నారని గురువారం మహబూబ్‌నగర్ పట్టణంలోని శ్రీ నక్షత్ర ఆస్పత్రిలో డాక్టర్ పి.రాజేష్ అతడికి శాస్త్ర చికిత్స చేయగా కిడ్నీలో దాదాపుగా 20 నుండి 25 రాళ్లు ఉన్నాయని ఒక్కొక్కటి 10, 12, 20 25, 30, 60మీ.మీ పరిమాణంలో ఉన్న రాళ్ళను తొలగించినట్లుగా ఆయన తెలిపారు. పేషెంట్ ఆర్థిక పరిస్థితిని గమనించిన డాక్టర్ ధైర్య సాహసంతో సుదూర ప్రాంతం హైదరాబాద్‌కు వెళ్లకుండా తమ ఆస్పత్రిలోనే ఈ శాస్త్ర విజయవంతం చేయడంతో అందరూ డాక్టర్ రాజేష్‌ని పలువురు ప్రశంసించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

• ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్

నవతెలంగాణ-తెలకపల్లి



కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న ట్రైని డాక్టర్ పై సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దేశమోని అంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని భగత్ సింగ్ చౌరస్తాలో ట్రైనీ డాక్టర్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్ర మంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేశమని ఆంజనేయులు, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్, సీపీఐ ఎం.నరేందర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సౌమ్య, ఆశా కార్యకర్త లక్ష్మి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో వంగ రాజశేఖర్ గౌడ్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని మాధవ స్వామి దేవాలయంలో జరిగిన చౌటబెట్ల గ్రామా వాస్తవ్యులు అల్వాల సువర్ణ-అల్వాల రఘువీరన్ గౌడ్‌ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు కార్తీక్-ధనకుమారిల వివాహానికి, అదేవిధంగా పట్టణ కేంద్రంలోని లోటస్ ఫంక్షన్ హాల్లో జరిగిన చౌటబెట్ల గ్రామా వాస్తవ్యులు వేనుగొండ లక్ష్మి-నరసింహల ఆహ్వానం మేరకు వారి కుమారుడు శరత్ కుమార్-దివ్యల వివాహ వేడుకలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు, కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సినియార్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకలో శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని రాజావీధికి చెందిన వారి ఆత్మీయ సహోదరులు కట్టా కిషోర్ కుమార్ శెట్టి-కట్ట పుష్పల ఆహ్వానం మేరకు శుక్రవారం శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ వారి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

హాస్టల్లో మెస్ ఛార్జీలు పెంచాలి : బీఎస్ఎఫ్

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల హాస్టల్‌ను బహుజన విద్యార్థి సమాఖ్య(బీఎస్ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబు, జిల్లా కో-కన్వీనర్ చందు, నాయకులు రాము, కుమార్, అనిల్, చిన్న ఉన్నారు.

భక్త మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్‌గా క్యామ ఓంకార్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని పద్మశాలి శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ సమావేశం శుక్రవారం మార్కండేయ ఆలయంలో జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ క్యామ ఓంకార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఆలయ అభివృద్ధి, పద్మశాలీల సమస్యలను గురించి మాట్లాడుకున్నట్లు తెలిపారు. అనంతరం మండల ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా చిన్న బొందయ్య, ఇనుగంటి సత్యనారాయణ, అధ్యక్షులుగా క్యామ ఓంకార్, ఉపాధ్యక్షులుగా సారంగ నిరంజన్, గంజి నరేందర్, ఉప్పల రాజు, గడ్డం బాలరాజ్, కార్యదర్శులుగా గడ్డం వెంకటేశ్వర్లు, మాకం శేఖర్, గోపు యాదగిరి, ఉప కార్యదర్శులుగా ఉప్పల సురేష్, గడ్డం నరేష్ ఇనుగంటి శేఖర్, కోశాధికారిగా ఇనుగంటి స్వామి, మార్కం ఉప్పల భగవంతు, మార్కం వెంకట నరసింహ, గడ్డం నాగరాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

హోంశాఖ, విద్యాశాఖ మంత్రి పదవులు బీసీలకు కేటాయించాలి : కాళ్ల నిరంజన్



కందనూలు : జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మరో ముగ్గురు బీసీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులివ్వాలని, హోం శాఖ, విద్యాశాఖ, పీసీసీ అధ్యక్ష పదవి బీసీలకే కేటాయించాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. కామరెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, యాదగిరి, లక్ష్మణ చారి, కృష్ణయ్య, కుట్ర శ్రీనివాసులు, చెన్నయ్య పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండలం కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని మండల జానపద కళాకారులు తమ ఆట, పాటలు పాడి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా జానపద కళాకారుల సంఘం సంయుక్త కార్యదర్శి తుపాకుల వెంకటేష్, సహాయ కార్యదర్శి కాటేపాగ నరసింహ, తెలంగాణ సాంస్కృతిక శాఖ, తోటి కళాకారుని బి.రమాదేవి, పెద్దకొత్తపల్లి మండల ఉపాధ్య క్షులు చెల్లెపాటి విష్ణు, నలవాల మధు, వెంగళయపల్లి నరసిం హ, నక్కలపల్లి శంకర్, నక్కలపల్లి స్వామి, ఉషన్న గౌడ్, మరికల్ యాదగిరి పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి సహకారంతోనే పట్టణాభివృద్ధి

• మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు

నవతెలంగాణ-కొల్లాపూర్



ఎక్సైజ్ పర్యటక పురావస్తు జూపల్లి కృష్ణారావు సహకారంతోనే పట్టణం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు అన్నారు. శుక్రవారం 11వ వార్డులో పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా జేసీబీ సహాయంతో ముళ్ళ కంపల తొలగింపును స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి జూపల్లి సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటి అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారని, వార్డులలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా సీసీ రోడ్లు, సైడ్ కాలువలను నిర్మిస్తున్నామని.. పారిశుద్ధపరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, తాగునీటి సరఫరా, వీధి దీపాల విషయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వారు తెలిపారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోరెల్లి మహేష్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ జమీర్ పాషా, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

నూతన చట్టం రూపకల్పనలో..

ప్రజలను భాగస్వామ్యం చేయాలి

• కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు

నూతన చట్టం రూపకల్పనలో ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలనే ప్రభుత్వ ఆదేశాల మేరకు, వర్క్ షాప్ నిర్వహించినట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులు, న్యాయవాదులు, మేధావులు, నిపుణులతో నూతన రెవెన్యూ చట్టం-2024 ముసాయిదాపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ఆర్ఓఆర్ చట్టం రాబోతున్నది. ఇది వ్యవసాయ భూముల కోసమే కాదు. నివాస స్థలాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేది. ఇందులో ఆబాదికి కూడా భూదార్ నంబర్ ఇచ్చే ప్రత్యేకాంశాలు ఉన్నాయి. అందుకే ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. అవగాహన పెంపొందించుకున్నప్పుడే న్యాయం పొందేందుకు మార్గం



సుగమమం అవుతుందని తెలిపారు. నూతన రెవిన్యూ చట్టం సవరణలు చేసేలా మేధావులు అందించిన సూచనలు సలహాలను పరిగణంలోకి తీసుకుని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తగ్గిన చర్యలు తీసుకుంటుందన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమమైన భూ రికార్డుల నిర్వహణను పరిశీలించిన నిపుణుల బృందం నూతన రెవెన్యూ చట్టం- 2024 ముసాయిదా బిల్లును రూపొందించిందని తెలిపారు. భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తమ సూచనలను అందజేయాలని కోరారు. నేడు నిర్వహించిన సమావేశంలో రెవిన్యూ నిపుణులు, న్యాయవాదులు అందించిన సూచనలు, సలహాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి సూచనలను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. వర్క్ షాప్‌లో పాల్గొన్న పలువురు మేధావులు, రెవిన్యూ రిటైర్డ్ అధికారులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు, పాత్రికేయులునూతన రెవిన్యూ చట్టంలో సవరణలు, సలహాలు, సూచనలు తమతమ అభిప్రాయాలను అందించారు. గ్రామంలోని ఆబాది భూముల రికార్డులు అప్డేట్ చేయాలని, సాదా బైనమాలకు కాలపరిమితి పెట్టి గతంలో వచ్చిన సాదా బైనమా దరఖాస్తులను పూర్తి చేసి సాదా బైనమా ద్వారా పట్టా మార్పిడి రద్దు చేయాలని తెలిపారు. జమాబంది రుసుం వసూలు చేయాలని, అనుభవదారుడు కాలం ఉండాలని, అన్ని ముటేషన్లు అధికారం తహసిల్దార్‌లకిస్తూ మొదటి అప్పిలేట్ అథారిటీ ఆర్డీఓ స్థాయిలో ఉండాలన్నారు. వారసత్వ(విరాసత్) పట్టా మార్పిడి ఉచితంగా చేయాలని, ప్రతి సంవత్సరానికి ఒకసారి పహాని రికార్డును కార్యాలయంలో భద్రపరచాలని, సమగ్ర భూ సర్వే చేపట్టాలని కోరారు. భూ రిజిస్ట్రేషన్ మార్పులు, సంబంధిత గ్రామంలో ప్రచారం చేయాలన్నారు. రెవిన్యూ రికార్డులు రెవెన్యూ గ్రామాల వారిగా కాకుండా, గ్రామాల వారిగా చేపట్టాలన్నారు. సాదా బైనామా దరఖాస్తులన్నిటిని పరిష్కరించాలని తెలిపారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలు కోసం ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి, రెవెన్యూ అసిస్టెంట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల అప్పిలేట్ అథారిటీ జిల్లా స్థాయిలోనే ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, న్యాయవాదులు, మీడియా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులున్నారు.

రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్, కేటీఆర్‌లకు లేదు

• కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు

నవతెలంగాణ-బిజినేపల్లి

రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్, కేటీఆర్‌లకు లేదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేవంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి పదేళ్ల అధికారంలో ఉన్నారు. మీరు ప్రజలకు ఇచ్చిన ఏఒక్క వాగ్దానమైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని, ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని మాటతప్పారన్నారు. మా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9నెలలోపే, కాంగ్రెస్ ప్రజలకు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను, అమలు చేసే దిశగా, ఎన్నో అడ్డంకులు ఎదురైనా అమలు చేస్తుందన్నారు. ప్రజలని మభ్యపెట్టి మోసపూరితమైన మాటలు చెప్పి, రోడ్లపైకి తెచ్చి, మీ మనుగడ కోసం, రైతుల ఆర్థిక వ్యవస్థపై దెబ్బ కొడుతున్నారని, జీరో కరెంట్ బిల్లు వస్తలేదా, రైతు రుణమాఫీ కాలేదా, ఉచిత బస్సు సౌకర్యం వినియోగించుకోవడం లేదా అని మీ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులని అడగండన్నారు. కార్యక్రమంలో వాలియా నాయక్, ఆదివాసి రాష్ట్ర సెక్రెటరీ, కుమ్మరి బుచ్చన్న, బిజినపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.



బల్మూరు : ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని బల్మూరు మండల అధ్యక్షులు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు వరంగల్ సభలో రాహుల్ గాంధీ సూచన మేరకు ఆనాటి రాష్ట్ర పీసీసీ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు మాట ఇచ్చారని తెలిపారు. దానికి కట్టుబడి నేడు అధికారంలోకి వచ్చిన పది నెలలు గడవక ముందే ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 వరకు చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఖదీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు మాషన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటయ్య, సీనియర్ నాయకులు రఘుమారెడ్డి, రామస్వామి, నాయకులు సాయి, ప్రశాంత్, బాలరాజు,కుర్మయ,కొట్టే తిరుపతి,రాజేష్ ఉన్నారు.



తిమ్మాజీపేట : రాష్ట్రంలో నేడు అధికారం పోయిందని ప్రతిపక్ష నేతలు సోయి లేకుండా ధర్నాలతో రైతుల పేరు చెప్పి దొంగ జపం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఉచిత బస్సు, ఉచిత కరెంట్ ఇచ్చాం,గ్యాస్ ఇచ్చామన్నారు. పదేళ్లలో రుణమాఫీ చేయనివారు ఇప్పుడు ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. రుణమాఫీ చేసి బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పామని, బీఆర్ఎస్ చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.29వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉస్మాన్, శ్రీనివాస్ బహదూర్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దానం బాలరాజు, హర్షవర్ధన్, ముబారక్, దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వరుణ్ కుమార్, దానం బాలకృష్ణ, సహదేవ్, రాజు ఉన్నారు.



26న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు

నవతెలంగాణ-కందనూలు

ఆగస్టు 19, 20 తేదీలల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ సింథటిక్ అథ్లెటిక్స్ ప్రధాన స్టేడియంలో జరగబోయే 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ సౌత్ జోన్ 20ఏళ్ల లోపు జూనియర్ పురుషులు, జూనియర్ మహిళలు, అండర్-18 బాలురు, బాలికలు, అండర్-14, 16, బాలబాలికలు అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్-2024, మీట్ కొరకై కల్వకుర్తి సమీపాన గల సీబీఎం కళాశాల మైదానంలో ఈనెల 26న ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

27న సమాలోచన సదస్సు

నవతెలంగాణ-కందనూలు



తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 27న పాలమూరులోని వి.వి.కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర విద్యా వ్యవస్థపై సమాలోచన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పద్మావతి, రవితేజ, గీతాంజలి జూనియర్ కళాశాల అధ్యాపక బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్తు విద్యా విధానాల పైనే ఆధారపడి వుందని, తెలంగాణ రాష్ట్ర విద్యా విధానంలో మార్పులు చేయాలని, విద్యావేత్తలు,బోధన సిబ్బంది, మేధావులు, సామాజిక కార్యకర్తలు తమ అభిప్రాయాలను పేపర్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యాసదస్సులో పాల్గొని అభిప్రాయాలను క్రోడీకరించి విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో టీయల్ఎఫ్ ఆర్గనైజింగ్ కమిటీ రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి, ఫిజిక్స్ అరుణ్ కుమార్, కళాశాలల డైరెక్టర్లు శ్రీనివాస్, మురళీధర్ రావు, శరత్ బాబు, అధ్యాప కులు కేశవులు, చక్రవర్తి, యాదయ్య, నర్సింహ్మా, ఉమాకాంత్, శంకర్ ఉన్నారు.

పెంట్లవెల్లి అగ్రికల్చర్ ఏఈఓగా విష్ణు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మండలంలో శుక్రవారం అగ్రికల్చర్ ఏఈఓగా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్తున్న కురుమూర్తికి జటప్రోల్, గోపులాపురం గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, కృష్ణయ్య వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని రైతులకు అందుబాటులో ఉండి వారికి ఎల్లవేళలా పంటలకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని, దీంతోపాటు రుణమాఫీ కి సంబంధించి రెండు లక్షల రుణమాఫీ కానీ రైతుల వద్ద నుంచి వివరాలు సేకరించి వారికి త్వరలోనే ప్రభుత్వం రుణమాఫీ అందేలా చూడాలని వారు తెలిపారు. అనంతరం నూత నంగా బాధ్యతలు చేపట్టినటువంటి అగ్రికల్చర్ ఏఈఓ విష్ణును సన్మానిం చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు తీగలు పడి ఆవు మృతి

కందనూలు : జిల్లా కేంద్రంలో రాత్రి కురిసిన వర్షానికి వ్యవసాయ పొలంలో చెట్టుకొమ్మ లు విరిగి కరెంటు తీగ మీద పడటంతో తీగ తెగిపోయి ఆవుమీద పడిన ప్రమాదంలో పట్టణానికి చెందిన రైతు తిమ్మాజిపేట నరేందర్‌కు చెందిన జర్సీ కట్టిన(గర్భంతో ఉన్న) నల్లఆవు చనిపోయింది. ఆవు ఖరీదు రూ.1లక్ష ఇరవై వేలు ఉంటుందని, ఆవు మృతి చెందటంతో ఉపాధి పొందుతున్న తానూ, తన బీద కుటుంబం వీధిన పడుతుందని, తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు.



తుప్పు పట్టిన వ్యాయామం పరికరాలు

నవతెలంగాణ-కొల్లాపూర్

మినీ స్టేడియంలో తుప్పు పట్టిన వ్యాయామ పరికరాలను గ్రౌండ్ ఫ్లోర్‌ను మరమ్మతులు చేపట్టాలని కొల్లాపూర్ మున్సిపల్ టౌన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కట్ట శ్రీనివాసులు ప్రభుత్వ అధికారులను కోరారు. శుక్రవారం మినిస్ట్రీలోని వ్యాయామం పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ మున్సిపల్ టౌన్‌లో మినీ స్టేడియంలో గల వ్యాయామ పరికరాలు ఓపెన్ జిమ్ మ్యాట్స్ శిథిలావస్థకు చేరుకున్నాయి. కొల్లాపూర్‌లో ప్రతిరోజు వాకింగ్‌కు వచ్చేవారు వ్యాయామం చేసేవారు మినీ స్టేడియంలో ప్రతి ఆదివారం



ఫ్యామిలీలతో మహిళలు, కాలేజీ యువతీ, యువకులు వాకింగ్ చేయడానికి మినీ స్టేడియంకు గతంలో చాలామంది ఉత్సాహం చూపించేవారు.

ఇప్పుడు. పురాతన వస్తువులుగా మిగిలిపోయినవి అధికారులు మినీ స్టేడియంను మర్చిపోయారు. ప్రస్తుతం వ్యాయామం మ్యాట్స్ కింద తేళ్లు, పాములు నిద్రించే విధంగా డ్యామేజ్ అయిపోయాయి. వ్యాయామం చేసే పరికరాలు విరిగిపోయాయి. గ్రీసింగ్ లేక అరిగిపోయాయి.మున్సిపల్ బడ్జెట్‌లో కంప్యూటర్లకు 5ఐదు లక్షలు, కార్ కిరాయిలకు ఎనిమిది లక్షలు కేటాయించే బదులుగా మిని స్టేడియంలో నూతన పరికరాలను అమర్చితే కొల్లాపూర్ పట్టణ ప్రజల ఆరోగ్యాలు మెరుగు పరిచిన వారిలో మనం కూడా భాగస్వాములు అవుతాము కనుక తక్షణమే మున్సిపల్ కమిషనర్ మినీ స్టేడియంను సందర్శించి స్పందించాలని కోరారు.

పాడి పశువుల పోషణలో మహిళలు ముందాలి

• పశువైద్యాధికారి డాక్టర్ మధు

నవతెలంగాణ-తెలకపల్లి

పాడి పశువుల పెంపకం పోషణలో మహిళలు ముందంజలో ఉండి లబ్దిపొందాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మధు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన స్వయం సహాయక సంఘంలోని సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ పాల ఉత్పత్తి గురించి గేదెలు ఆవులు పాలు ఎక్కువ ఇచ్చే జాతుల గురించి మహిళలకు వివరించారు. శ్రీనిధి రుణాలు గేదెలకు, ఆవులకు రుణము రూ. 93,270 ఇస్తామని, ఇందులో 8 నుంచి 10 లీటర్ల వరకు ఒక పూటకు గేదె కానీ, ఆవు పాలు ఇస్తుందని తెలిపారు. రూ.75వేల చొప్పున కొనుగోలు చేయుటకు, దానకు రూ.7200 ట్రాన్స్పోర్టేషన్ రూ.3వేలు, ఇన్సూరెన్స్ చార్జీ రూ.5088, ట్రాన్సిస్టర్ ఇన్సూరెన్స్ రూ.443, షేర్ క్యాపిటల్ వచ్చేసి 2% 174 రూపాయలు షేర్ క్యాపిటల్ 835 మొత్తం రూ.93, 270 లోను మంజూరు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ రుణాన్ని 48 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. నెలకు వాయిదా రూ.2200 చొప్పున చెయాల్సి ఉంటుందన్నారు. అవసరమైన మహిళలకు కొనుగోలు కోసం వేరే రాష్ట్రంలో కొనుగో



లు చేయుటకు వెళ్లాల్సివస్తుందని ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు కొనుగోలు చేయుటకు అనుకూలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్, సీసీలు నరసింహ, నిరంజన్, సుకునయ్య సుజాత, నాగలక్ష్మి, రేణుక, భార్గవి,శివ, రజిత మండలంలోని పర్వతాపూర్, వట్టిపల్లి, తెలకపల్లి, కారువంగా, బండపల్లి, దాస్ పల్లి, పెద్దూరు, వట్టిపల్లి తండా ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి గెల్వలంబ మాత బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-వంగూరు

ఈ నెల 24 నుండి 28 వరకు మండల కేంద్రంలో ఉన్న శ్రీ గెల్వాలంబ మాత ఉత్సవాలు జరగనున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో గల ప్రముఖ ఆలయాలలో శ్రీ గెల్వలంబ మాత ఆలయం ఒకటిగా చెప్పవచ్చు. కొలిచే కొంగు బంగారంగా భక్తులు అమ్మవారిని ఆరాధిస్తుంటారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. మండల కేంద్రంలో అమ్మవారు కొలువుదీరడానికి పూర్వీకులు చెప్పిన చరిత్ర ఆధారంగా అమ్మవారు ఇక్కడ కొలువు దీరడానికి పూర్వం వంగూరు తాలూకలో వేశ సంస్థానాదీశులు దండయాత్ర చేసి ఇక్కడి పశు సంపదను ధన ధాన్యాలను దోచుకొని వెళ్తుండగా ప్రజల్లో శ్రీ గెల్వలంబ మాతకు పూజలు చేసి మా పశువులను మా ధన ధాన్యాలను తిరిగి ఇప్పించాలని కోరగా అమ్మవారు తన దివ్య శక్తితో ఆ పశువుల రూపు రేఖలు నల్లవి తెల్లవి గాను తెల్లవి నల్లవి గాను బిల్లా కొమ్ములు గాను చేసి తిరిగి వచ్చేటప్పుడు అందించిన మహా గొప్ప దైవం గెల్వలంబ మాత అని చెబుతుంటారు. ఉత్సవాల్లో భాగంగా 24న ఉదయం 6గంటలకు మేలుకొలుపు తోరణ అలంకరణ మంగళ వాయిద్యాలతో ధ్వజారోహణము, గణపతి పూజ, నవగ్రహ పూజ, అఖండ దీపా రాదన, నిత్యాచరణ అమృతలో అభిషేకం మంగళహారతి ఉదయం 10 గంటలకు అమ్మవారు ఊరేగింపు కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు నాజర్ బోనాలు, వైశ్యుల బోనాలు బండ్లు, వాహనాలు తిరుగుతాయి. 25 న బోయ, రెడ్డి, గౌడ్స్, పద్మశాలి, వివిధ బీసీ కులాలకు సంబంధించిన బోనాలు, బండ్లు తిరుగును, రాత్రి డిజె శివ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ ఆట పాట కళాకారులచే నిర్వహించబడును. 26న ముదిరాజ్ బోనాలు, బండ్లు తిరుగును, 27న రథోత్సవం, 28న యాదవులచే ఉట్లు కొట్టబడును. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అచ్చంపేట కల్వకుర్తి డిపోల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని వసతులు పగడ్బందీ చర్యలు చేపట్టినట్లు ఆలయ చైర్మన్ అందుగుల వెంకటస్వామి తెలిపారు.





కొల్లాపూర్ విష్ణువర్ధన్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-ధరూర్

జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి శ్రీ రమ్య ఇండస్ట్రీస్ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ డిస్టిక్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొల్లాపూర్ విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల కాంగ్రెస్ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



నవతెలంగాణ-నారాయణపేట

శ్రీ హరికోట నుండి గత సంవత్సరం జులై 14న చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టారు.అదే సంవత్సరం ఆగస్టు 23న చంద్రునిపై ల్యాండర్లు దింపింది. దీనిని దృష్టిలో పెట్టుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పేట మండల పరిధిలోని జాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం, చంద్రయాన్-3 విద్యార్థులకు టీవీలలో చూపించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం పాఠ శాల ప్రధానోపాధ్యాయులు భారతి, జిల్లా సైన్స్ అధికారి హెచ్.భాను ప్రకాష్ మాట్లాడారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నిర్మల శశిరేఖ, ఉపాధ్యాయ బృందం మధుసూదన్ రావు, లక్ష్మణ్, ప్రతాప్, నరసింహ, శిరీష, మంగళ, వెంకటేష్,విద్యార్థులు పాల్గొన్నారు.



ధన్వాడ : మండలం కొండాపూర్ గురుకులంలో శుక్రవారం తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చంద్రయాన్-3 నమూనాను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.రాజారాం, వైస్ ప్రిన్సిపాల్ సాంబ్యానాయక్, రాజా శ్రీనాథ్ రెబ్బా, సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు సంతోష్ నాయక్, శ్రీధర్ గౌడ్, అనిల్ సింగ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

'మరి ఎన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలి'

నవతెలంగాణ-ఊట్కూర్



మరి ఎన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఓఎంఐఎం సమన్వయ కార్యకర్త ఎస్.హాజమ్మ అన్నారు. ఆగస్టు 15న ఉత్తమ ఐసీడీఎస్ సూపర్వైజర్‌గా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, నారాయణపేట ఎమ్మెల్యే చేతుల మీదగా ఊట్కూర్ గ్రామానికి చెందిన గీత ఐసీడీఎస్ సూపర్వైజర్‌గా ఉత్తమ అవార్డు తీసుకోవడం పట్ల ఊట్కూర్‌లో శుక్రవారం ఓఎంఐఎం సమస్త ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హాజమ్మ మాట్లాడుతూ సూపర్వైజర్ గీత మరి ఎన్నో ఉత్తమ అవార్డులు తీసుకొని ఉన్నత స్థానాలను ఎదగాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, ఐఎంఐఎఫ్ సమస్తసభ్యులు పాల్గొన్నారు.

'ఆర్వోర్ నియమ నిబంధనలు పాటించాలి'

నవతెలంగాణ-నారాయణపేట

రాష్ట్రంలో ధరణి స్థానంలో తీసుకురాబోతున్న కొత్త ఆర్‌ఓఆర్ చట్టాన్ని సరైన రూపంలో రైతులు భూ హక్కుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను మరింత జటిలం చేయకుండా ఉండడానికి వారికి శాశ్వత ప్రయోజనం చేకూరాలంటే బిల్లులో రూపొందించిన నియమ నిబంధనలను ప్రజలకు మరింత వివరంగా ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా, వివిధ రంగాల నిష్ణాతుల రైతు సంఘాల సలహాలను తీసుకోవడానికి ఉద్దేశించబడిన సమయం నేటితో ముగుస్తున్నందున మరింత ముందుకు పొడిగించి డ్రాఫ్ట్ బిల్లులోని లోపాలను, సందిగ్ధకరంగా ఉన్న పదజాలాలను, మరింత స్పష్టంగా రూపొందించడానికి గాను, ప్రజల్లోకి రైతు సమూహాల్లోకి మేధావుల దృష్టికి తీసుకుపోవడానికి గాను మరింత సమయం పొడిగించాల్సిన అవతరం ఉందని మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ అన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్




నవతెలంగాణ-ఊట్కూర్

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. విద్యార్థులకు మెనూతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్ అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరు ఎలా ఉందని,విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయంపై ఆరా తీశారు. అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ఎలా ఉందని, కూరగాయలు ఎలా వండిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయుల బృందంతో మాట్లాడి వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఉన్న బియ్యం, స్టాక్‌ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల తనిఖీ అధికారి కళ్ళప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ చెల్లించిన వ్యక్తులు పునరుద్ధన

నవతెలంగాణ-మరికల్



మరికల్ పట్టణ కేంద్రంలో వెయ్యి రూపాయలు ఎల్ఆర్ఎస్ కట్టిన యజమానులు మరికల్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన గ్రామ ప్రజలు మరికల్‌లో గల రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు, రైతులు, మరిక ల్‌లో కొనుగోలు చేసిన ప్లాట్లు వెయ్యి రూపాయలు ఎల్ఆర్ఎస్ కట్టిన ప్లాట్ యజమానులు మీ దగ్గర ఉన్న ప్లాటు డాక్యుమెంట్లు ఎల్ఆర్ఎస్ చెల్లించిన ఆన్‌లైన్ రసీదు తీసుకొని క్లియర్ చేసుకోగలరని మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ ఏఈలను సంప్రదించాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ల, యజమానులు రెగ్యులరైజ్ చేయడా నికి సహకరించాలని గ్రామ, మండల ప్రజలు తెలిపారు.

జూరాల ప్రాజెక్టుకు మళ్లీ పెరిగిన వరద



నవతెలంగాణ-ధరూర్

మూడు రోజుల నుంచి ఎగువ ప్రాంతాన కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. దీనికి తోడు కర్ణాటక జలాశయమైన నారాయణపూర్ డ్యాం 13గేట్ల ద్వారా 49,331 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న జూరాలకు విడుదల చేశారు. దీంతో జూరాల ప్రాజెక్టుకు వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. ఎగువ నుంచి ప్రాజెక్టుకు 94,000 క్యూసెక్కుల వదర వచ్చిచేరుతున్నది. దీంతో అధికారులు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నానికి జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు. ప్రస్తుతం 318.40 మీటర్ల వద్ద నీరు నిల్వ ఉన్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం గరిష్ఠంగా 9.65 టీఎంసీలకు గాను ప్రస్తుతం 9.439 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. జూరాలకు 94వేల క్యూసెక్కులు ఇన్ ఫ్లో ఉండగా, ఔట్ ఫ్లో 1,21,244 క్యూసెక్కులు నమోదయిందని పీజేపీ అధికారులు తెలిపారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఎల్ఆర్ఎస్ : కలెక్టర్



నవతెలంగాణ-నారాయణపేట

ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఎల్ఆర్ఎస్(లే అవుట్ రెగ్యులజేషన్ స్కీం) దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం శివారులో గల 374, 375 సర్వే నంబర్లలో ఓ యజమాని తన ప్లాట్ రెగ్యులరైజే షన్ కోసం ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తును ఆ స్థలం వద్ద ఎల్ఆర్ఎస్ యాప్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమాని ప్లాట్‌కు ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ కొలతలు చేయించి కలెక్టర్‌కు చూపించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా ఎలా పరిష్కరిస్తారని విషయాన్ని కలెక్టర్‌కు ఫోన్ ద్వారా చూపించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్‌లో ఉన్న ఎంపికలను ఒక్కొక్కటిగా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ విషయంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల నివేదికలను తీసుకోవాలని జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారికి కలెక్టర్ సూచించారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తు కు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలన్నారు.

సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు : ఎస్పీ

నవతెలంగాణ-నారాయణపేట



నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయం గాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్‌నీ బాధ్యుడిగా చేస్తూ ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

మత్తు పదార్థాలపై నిఘ.. నియంత్రణ కోసం కృషి

- ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్

నవతెలంగాణ-ఊట్కూర్



మత్తు పదార్థాలపై నిఘా ఏర్పాటు చేసి వాటిని నియంత్రణ కోసం కృషి చేయడం జరుగుతుందని నారాయణపేట ఎక్సైజ్ శాఖ సీఐ అశోక్ కుమార్ అన్నారు. ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా ఎక్కడైనా తయారు చేసిన నిల్వ ఉంచిన అమ్మకాలు కొనసాగించిన అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పక్క రాష్ట్రం అయినా కర్ణాటకకు చెందిన మద్యం జిల్లాలో ఎక్కడ అమ్మకాలు కొనసాగించరాదన్నారు. గంజాయి ఎక్కడ కూడా సాగు చేయరాదని గంజాయిని నిలువ ఉంచిన అమ్మిన రవాణా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు. గంజాయిని సాగు చేసినా, నిలువ ఉంచినా రవాణా చేస్తున్న అమ్మకాలు కొనసాగిస్తున్న వారి వివరాలను నారాయణపేట ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని, అలాంటి వారి పేర్లను గొప్యంగా ఉంచి వారికి పరితోషకం ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటితో ప్రజలు సహకరించాలని వారు కోరారు. మత్తు పదార్థాలకు యువకులు అలవాటు చేసుకోరాదని ఔసూచించారు. మత్తుతో జీవితాలు చిత్తుగా చేసుకోవద్దని మధక ద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత అన్నారు. చెడు అలవాట్లకు బానిసై యువత చనిపోవద్దని సూచించారు మత్తు పదార్థాల నివారణకు నారాయణపేట జిల్లాలో మూడు టీంలు పనిచేస్తున్నాయన్నారు. బైండవర్ చేసిన వారు మళ్లీ పట్టుపడితే చట్టపరంగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై నిఘా ఏర్పడు చేసి వాటిని పూర్తిగా నియంత్రణ కోసం కృషి చేసే విధంగా పనిచేస్తుందన్నారు.

మహిళ చట్టాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-నారాయణపేట డెస్క్

సమాజంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు అరికట్టేందుకు అవసరమయ్యే మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహ చేపట్టామని సి టీం పోలీసులు సమీనా చెన్నయ్యలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు అంశాలపై విద్యార్థుల కు అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలపై, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలన్నారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహలను ప్రోత్సహించరాదని, అలాంటివారు ఎవరైనా ఉంటే షీ టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలన్నారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398కి పిర్యాదు చేయాలన్నారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930, 108, 100, 112లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

- జిల్లా వ్యాప్తంగా బ్లాక్ డే విజయవంతం
- నల్ల రిబ్బన్లతో నిరసన, జీవో ప్రతులు దగ్ధం

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

తెలంగాణ స్టేట్ సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గత టీఆర్ఎస్ ప్రభుత్వం సీపీఎస్ విధానంలోనే కొనసాగుతామని 23 ఆగస్టు 2014 ఇచ్చిన జీవో నెంబర్ 28కు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖలా ప్రభుత్వ కార్యాలయాలల్లోను, ప్రతి పాఠశాలల్లోను, మండల కేంద్రాల్లోను ప్రతి సీపీఎస్ ఓపీఎస్ ఉద్యోగి నల్ల రిబ్బన్ ధరించి విధులకు హాజరు అయ్యి భారీ స్థాయిలో నిరసన తెలియజేశారు. జిల్లా కేంద్రం కలెక్టరేట్ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో జీవో నెంబర్ 28కు వ్యతిరేకంగా సీపీఎస్ వద్దు - ఓపీఎస్ ముద్దు, ఒక్కటే sarvis-ఒక్కటే పెన్షన్ వంటి నినాదాలతో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో నిరసన తెలియజేశారు. అనంతరం ఏవో వీరభద్రప్పకు వినతిపత్రం అందజేశారు. వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సీపీయస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సాయంత్రం 6గంటలకు కృష్ణవేణి చౌరస్తాలో జీవో 28 ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ వీరభద్రప్ప, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాగార్జున గౌడ్, టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ కార్యదర్శి భీమన్న, సీపీఎస్ యూనియన్ రాష్ట్ర సహాధ్యక్షులు విష్ణు, సీపీఎస్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ట్రెజరర్ వన్నువాడ రమేష్ కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు బుచన్న, జిల్లా కార్యదర్శి పరుష రామ్, అర్పిత, బద్రునిస బేగం, రేణుక, జిల్లా మహిళా కార్యదర్శి వెంకటలక్ష్మి, రఫీ, సుధాకర్, శ్యాంసుందర్, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పొలంలో మొసలి.. కూలీలకు గుండెఝల్లు

మల్దకల్ : మండల కేంద్రంలోని దేవరచెరువు వెనుక చాకలి కందన్ సవారి యొక్క సీడ్ పత్తిపొలంలో మొసలి కలకలం రేపింది. ఉదయం పొలంలో పనిచేస్తున్న కూలీలకు మొసలి కనిపించడంతో వారికి గుండె ఆగినంత పనైంది. భయభ్రాంతులకు గురైన కూలీలు వెంటనే పోలీసులు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న జమిందార్ పురేందర్, కానిస్టేబుల్ నిరంజన్, అటవీ సిబ్బంది రైతుల సహాయంతో మొసలిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. భారీ వర్షాలకు చెరువులు, కుంటలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో మొసలి పొలంలోకి వచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. గత నెల రోజుల క్రిందట వచ్చిన వర్షానికి చెరువులో కనిపించడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు ఆ చెరువులోనే ఉంటూ సదా తీర్చుకుంటున్నాది రెండు రోజుల నుండి భారీ వర్షాల కారణంగా చెరువు పూర్తిగా నిండు కుండలా మారడంతో ఆ నీటి ప్రభావంలో పంట పొలాల్లోకి పోయి ఉన్నట్లు రైతుల సమాచారం.



ఎటకేలకు మొసలిని పట్టుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్, యువకులు..

దేవర చెరువులో నివాసం ఉంటున్న ముసలి శుక్రవారం వర్షం నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో పొలాలలోనికి వెళ్లడం జరిగింది. ముసలిని పట్టుకోడానికి ప్రయత్నించిన ఫారెస్ట్ ఆఫీసర్లకు సరైన పనిముట్లు దొరకక చాలా ఇబ్బంది ఎదుర్కవాల్సి వచ్చింది. ఎటకేలకు మల్దకల్ పెద్దొడ్డి గ్రామ యువకుల సాయంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లతో కలిసి మొసలిని పట్టుకున్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ పోలీస్ శాఖ వారు పెద్దొడ్డి మల్దకల్ గ్రామానికి చెందిన యువకులను అభినందించారు. 6గంటలు నెరవేర్యం లేకుండా శ్రమించి మొసలిని పట్టుకున్నారు.



కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ధరూర్



గద్వాల నియోజకవర్గంలో కె.టి.దొడ్డి మండల పరిధిలోని పాతపాలెంలో ఇటీవలే కురిసిన భారీ వర్షం కారణంగా పాతపాలెం నీలహళ్లి గ్రామాలకు ప్రధాన రహదారిలో కాలువ తెగిపోవడంతో గ్రామస్తులకు రైతులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెగిపోయిన కాల్వలను పరిశీలించి, వెంటనే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని అధికారులకు తాత్కాలికమైన రాకపోకలను ఏర్పాటు చేయా లని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు వెంకటన్న గౌడ్, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌లు పునరుద్ధరించాలి

గట్టు : సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ జీవో నెంబర్ 28కి వ్యతిరేకంగా జడ్పీహెచ్ఎస్ గట్టు పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు నరసింహులు గౌడ్, టీఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్, టీపీయూఎస్ మండల అధ్యక్షుడు పరశురాం, ఎస్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు నరసింహులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, మధుసూదన్, రాముడు, అజీమ్ బేగ్, రాఘవేంద్ర ప్రసాద్, సరిత తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ : బ్లాక్ డే సందర్భంగా నల్ల రిబ్బన్లతో నిరసన, జీవో ప్రతులు దగ్ధం తెలంగాణ స్టేట్ సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మల్దకల్ మండలంలోని ఎల్కూర్ ఉన్నత పాఠశాల, మల్దకల్ జూనియర్ కళాశాలలో, పెద్దొడ్డి ప్రాథమిక పాఠశాలలో సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల బ్లాక్ డే సందర్భంగా జీవో 28కి వ్యతిరేకంగా నిరసన తెలిపి ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ఓపీఎస్ అమలు చేయాలని భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జీవో 28 ప్రతులను దగ్ధం చేశారు. ప్రజా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సీపీయస్ ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, సీపీయస్‌కి సంబంధించిన జీఓ ఎంఎస్ నెం 28 ప్రతులను దహనం చేస్తూ నిరసనలు తెలిపినారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా కార్యదర్శులు భరత్, పరమేష్ , ఎస్టీటియు జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, హెచ్.యం.రమేష్, అఫ్రోజ్, రామన్న, చక్రధర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి పీఎస్‌సీ సిబ్బంది బాధ్యతతో పని చేయాలి

- డీఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రతి పీఎస్‌సీ సిబ్బంది బాధ్యతతో పని చేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ సిద్ధప్ప అధికారులను ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుక్రవారం మానోపాడ్, ఇటిక్యాల, క్యాథూర్, మల్దకల్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, డీఈఓలకు, అన్ని హెల్త్ ప్రోగ్రాంల యందు డీఎంహెచ్వో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి హెల్త్ ప్రోగ్రాంలో యందు బ్యాక్ లాగ్స్ ఉండకుండా చూడాలని, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఎప్పటికప్పుడు, ఎంట్రీ చేయాలని, ప్రతి ఒక్కరు విధుల యందు నిర్లక్ష్యం చేయకుండా, విధుల యందు సమయ పాలన పాటించాలని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్‌సీడీ, ఏఎన్ఎం, స్క్రీనింగ్ నెలనెలా టార్గెట్ పూర్తి చేయాలని సార్ గారు తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జి.రాజు, డాక్టర్ ప్రసూన రాణి, డాక్టర్ రిజ్వానా తస్నీర్, ఇన్చార్జి డీపీహెచ్ఎన్ఓ వరలక్ష్మి, డీడియం రామాంజనేయులు, ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శ్యాంసుందర్, తిరుమలేష్ రెడ్డి, వివిధ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లపైనే వరద నీరు చెరువుల

- తలపిస్తున్న బురద మాయంగా మార్లబీడు లో రహదారి

నవతెలంగాణ-ధరూరు



మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో శుక్రవారం రహదారున్ని చెరువుల తలపిస్తున్నాయి. మార్లబీడు గ్రామం నుండి మురికి నీరు, వర్షం ద్వారా వచ్చిన నీరు మొత్తం చెరువును తలపిస్తున్నట్లు గ్రామస్తులు అధ్యాపకులు వాపోయారు. ఈ వరద దెబ్బకి బురద మాయంగా మారి రహదారి వెంబడి వాహనాలు నడవడం లేనట్లుగా బురద మాయంగా మారి చెరువుల తలపిస్తుంది. డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో అదేవిధంగా కాలనీలో వరద నీరు పోవడానికి డ్రైనేజీ కూడా మూసుకుపోవడంతో తేళ్లు, పాములు వస్తున్నట్లు అందువల్ల విద్యార్థులు, అధ్యాపకులు భయాందోళన గురవుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామం నుండి ఉండే మోరి కాలువలో పూర్తిగా జమ్ము పెరగడం వల్ల నీటి ప్రవాహం సరిగా లేదని అందువల్ల ఆ నీరు తేలియాడుతున్నట్లు ఉందని తెలిపారు. దయచేసి మండల రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు, ముఖ్యంగా కలెక్టర్ స్పందించి సమస్య త్వరగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

చిన్నోనిపల్లి గ్రామస్తులు ఆందోళనలో



గట్టు : మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ ముంపు గ్రామం పరిస్థితి చాలా ఇబ్బందికరంగా తయారయింది. ఇటీవల కురిసిన వర్షానికి భారీగా వచ్చిన వాగులు వంకలు వరద నీరు రావడంతో ఈ రిజర్వాయర్‌లోకి పెద్ద ఎత్తున వాటర్ వచ్చి చేరడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు గ్రామంలోకి నీళ్లొచ్చి మునిగిపోతుందా అని భయాందోళనలో ప్రజలున్నారు. రిజర్వాయర్ కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య అధికారులతో మాట్లాడి అతి త్వరలో గ్రామం మునగకుండా చిన్నోనిపల్లి గ్రామస్తులను ఆదుకోనీ గ్రామస్తులను ఇబ్బం ది పడకుండా చూడాలని అధికారులకు చెపారు. రిజర్వాయర్‌లోని వాటర్ నీరు బయటకి పంపించే విధంగా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌ని, అధికారులను ఆదేశించారు.ఆ తర్వాత పనులు ప్రారంభించి కాంట్రాక్టర్ కాలువ తీయడానికి పనులు ప్రారంభించారని గ్రామస్తు తెలియజేశారు.

పాఠశాలను తనిఖీ చేసిన క్లస్టర్ హెచ్ఎం

నవ తెలంగాణ-క్రిష్ణా

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలను కృష్ణ మండల క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు జి కిషోర్ కుమార్ పరిశీలించారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు తంగడిగి గ్రామాల ప్రాథమికున్నత పాఠశాలలను కృష్ణ మండల క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. జాలి ఫోనిక్స్, ఎస్ఎఎస్ పరీక్షల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు, తదనంతరం మిడ్ డే మీల్స్ తదితర విషయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తయప్ప, సిద్దప్ప ఉపాధ్యా యులు, సీఆర్పీ అమిన్ రెడ్డి ఉన్నారు.




బిజినెస్

హ్యుందాయ్ నుంచి అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్

న్యూఢిల్లీ : హ్యుందాయ్ మోటార్ ఇండియా అల్కజార్‌లో సరికొత్త ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను సెప్టెంబర్ 9న విడుదల చేయనున్నట్టు తెలిపింది. 1.5 టర్బో జీడీఐ పెట్రోల్, 1.5 యూ2 సీఆర్‌డీఐ డీజిల్ ఇంజిన్ వేరియంట్లలో అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ లభించనుందని తెలిపింది. ఈ ఇంజిన్ గరిష్టంగా 158 బిహెచ్‌పీ విద్యుత్, 253 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుందని పేర్కొంది. ఈ వాహనానికి ముందస్తు బుకింగ్‌లను స్వీకరిస్తున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. రూ.25,000 చెల్లించి కొనుగోలుదార్లు కొత్త అల్కజార్‌ను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది.

తప్పు పట్టకుండా ఉక్కుకు లోహపు పూత

మార్కెట్‌లోకి ఏఎం, పీఎస్ ఆప్టిగల్



హైదరాబాద్ : ప్రముఖ ఉక్కు తయారీదారులైన ఆర్సెలార్ మిట్టల్ (ఎఎం), నిప్పన్ స్టీల్ (ఎన్) సంస్థలు సంయుక్తగా కలర్ కోటెడ్ స్టీల్ బ్రాండ్ 'ఆప్టిగల్'ను ఆవిష్కరించాయి. జింక్, అల్యూమినియం, మెగ్నీషియం లోహ పూతతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్టు పేర్కొన్నాయి. ఈ హై-ఎండ్ వాల్యూ యాడెడ్ స్టీల్ 'ఆప్టిగల్' - ఆర్సెలర్ మిట్టల్ యూరోప్ పేటెంట్ బ్రాండ్ అని తెలిపాయి. దేశంలో తొలిసారి ఎఎం, ఎన్ఎస్ ఇండియా ద్వారా పంపిణీ చేయబోతున్నట్లు ఆ సంస్థ సీఈఓ దిలీప్ ఊమెన్ తెలిపారు. మేక్ ఇన్ ఇండియా నినాదానికి అనుగుణంగా దీనిని తీర్చిదిద్దామన్నారు.

హైదరాబాద్ కనెక్ట్ నిర్వహించిన పేఓనీర్

హైదరాబాద్ : ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీ పేఓనీర్ తన ఐదో పేఓనీర్ వీబీపీ కనెక్ట్‌ను హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించింది. ప్రపంచంలోని చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలు (ఎస్ఎంబిలు) లావాదేవీలు నడపడానికి, వ్యాపారం చేయడానికి, అంతర్జాతీయంగా ఎదిగేందుకు తాము మద్దతునిస్తున్నట్లు పేఓనీర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ సిసోడియా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది తమ నెట్‌వర్క్ పెంచుకుని, ఇన్‌సైట్లు పొంది, తమ వ్యాపారాలను అంతర్జాతీయంగా విస్తరించేందుకు వ్యూహాలు నేర్చుకున్నారన్నారు. గ్లోబల్ స్టార్టప్‌ల్లో హైదరాబాద్ 19వ స్థానంలో నిలిచిందన్నారు.

జిఆర్ఎం ఓవర్సీస్‌కు సల్మాన్ ప్రచారం



న్యూఢిల్లీ : ఎఫ్ఎంసీజీ కంపెనీ జీఆర్ఎం ఓవర్‌సీస్ లిమిటెడ్ తన బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను నియమించుకున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. తమ సంస్థ 10ఎక్స్ బాస్మతి రైస్, 10ఎక్స్ వీట్ ఫ్లోర్ (అట్టా)కు సల్మాన్ ప్రచారం కల్పించనున్నారని జీఆర్ఎం ఓవర్‌సీస్ ఎండీ అతుల్ గార్గ్ తెలిపారు. సల్మాన్‌తో ప్రచారం దేశంలోని అన్ని ప్రాంతాల వరకు, మధ్యప్రాచ్యం వంటి కీలక ఎగుమతి మార్కెట్‌లను మరింత అందిపుచ్చుకోవడానికి వీలుందన్నారు.

గ్రేసియాతో పటిష్టంగా మిరప మొలకలు

గోద్రెజ్ ఆగ్రోవెట్ వెల్లడి

నవతెలంగాణ : గ్రేసియాతో శుద్ధి చేసిన మిరప మొలకలు పటిష్టంగా, ఆరోగ్యంగా ఉంటాయని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్‌కె తెలిపారు. సరైన సమయంలో, సరైన పరిమాణంలో గ్రేసియాను వినియోగించటం ద్వారా, నర్సరీ యజమానులు పొలాల్లో మెరుగైన నాట్ల కోసం తెగులు లేని నారును పొందవచ్చన్నారు. దేశం మొత్తం సుగంధ ద్రవ్యాల ఎగుమతుల్లో 42శాతంగా ఉన్న మిరప పంటలు రైతుల అభ్యున్నతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గ్రేసియా తెగుళ్ళ, పర్యావరణ ఒత్తిళ్లకు మరింత నిరోధకతను కలిగి ఉన్న ఆరోగ్యకరమైన నారును అందిస్తుందన్నారు.

జడ్చర్లలో పిడిలైట్ రాఫ్ కొత్త తయారీ కేంద్రం

నవతెలంగాణ : పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపింది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్నాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుందని పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియం ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సామ్‌సంగ్ నుంచి పది ఏఐ శ్రేణి వాషింగ్ మెషీన్‌లు

గుర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఏఐ ఆధారిత 10 రకాల వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ నెలాఖరులో విడుదల చేయబోతున్న దాని రాబోయే ఫ్రంట్-లోడ్ ఎఐ పవర్డ్ వాషింగ్ మెషీన్ కోసం ఇటీవల టీజర్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. అద్భుతమైన మేడ్ ఇన్ ఇండియా శ్రేణి దేశీయ లాండ్రీ మార్కెట్‌లో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని భావిస్తున్నామని ఆ సంస్థ పేర్కొంది.

క్లారిటీ సిరీస్ ను లాంచ్ చేసిన బౌల్ట్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో నెంబర్ వన్ రేటెడ్ ఆడియో బ్రాండ్ గా గుర్తింపు తెచ్చుకున్న కంపెనీ బౌల్ట్, ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించిన బౌల్ట్... ఆడియ టెక్నాలజీలో అందరికంటే ముందంజలో ఉంది. దీంతో ఇప్పుడు మరోసారి తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు సిద్ధమైన బౌల్ట్.... తాజాగా టైలర్ మేడ్ టీడబ్ల్యూఎస్ క్లారిటీ 1 మరియు 3 ని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ లాంచ్ ద్వారా డిజైన్ మరియు ఆడియో టెక్నాలజీలో సరికొత్త బెంచ్ మార్క్ ని సెట్ చేయాలని భావిస్తోంది.

68వ సంవత్సరాల అనుభవాన్ని ప్రదర్శిస్తున్న డ్యూరోప్లై

నవతెలంగాణ-హైదరాబాద్ : డ్యూరోప్లై, ప్రముఖ ప్లైవుడ్ ప్లేయర్‌లలో అత్యంత గొప్ప వారసత్వం గలది, రాబోయే మేట్ సియ 2024లో తన అద్భుతమైన 68వ సంవత్సరం వారసత్వాన్ని అందిస్తూ అందమైన ఇంటి ఇంటీరియర్‌లను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది. డ్యూరోప్లై దాని అగ్రశ్రేణి ప్లైవుడ్, వెనీర్లు, డోర్లు బ్లాక్‌బోర్డ్‌ల శ్రేణితో కస్టమర్-కేంద్రీకృతఆవిష్కరణకు సంబంధించిన గొప్ప వారసత్వాన్ని ప్రదర్శిస్తోంది. మేట్ సియ అనేది భారతదేశపు అతిపెద్ద నిర్మాణ సామగ్రి ప్రదర్శన, ఆగస్ట్ 22-25, 2024న యశోభూమి ద్వారక, న్యూఢిల్లీలో జరుగుతుంది, బిల్డింగ్ మెటీరియల్స్ పరిశ్రమలోని సంస్థలన్నింటినీ ఒకే పైకప్పు క్రిందకు తీసుకువస్తుంది. అత్యుత్తమ నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన డ్యూరోప్లై, ప్రదర్శనలో ప్రసిద్ధి చెందిన, గౌరవప్రదమైన అత్యంత ప్రజాదరణ గల సంస్థగా ఎదిగింది, టాప్ ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, బిల్డర్లు ఛానెల్ భాగస్వాములు దీన్ని సందర్శిస్తారు.

ఆపరేషన్ హైడ్రా

- దూకుడుగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు
- వణికిపోతున్న రియల్టర్లు, అక్రమార్కులు
- చిన్న, మధ్యతరగతిపైనా కొరడా !
- సత్ఫలితాలిచ్చేనా ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైడ్రా...హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్..రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంస్థ. ప్రభుత్వ చెరువులు, నాళాలు, రోడ్లు, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే లక్ష్యంగా రేవంత్ ప్రభుత్వం రంగంలోకి తీసుకొచ్చిన వ్యవస్థ. దీనికి సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను కమిషనర్‌గా సర్కారు నియమించింది. అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం చట్టం రూపంలో బయటకొచ్చిన ఈ హైడ్రా ఇప్పుడు హైదరాబాద్ రాజధానితోపాటు హెచ్ఎండీఏ పరిధిలోనూ సంచలనాలను సృష్టిస్తున్నది. ఏండ్లుగా అక్రమార్కులు, కబ్జాదారుల చెరలో చిక్కుకున్న చెరువులు, నాళాలు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కవచంగా హైడ్రా అడుగులేస్తున్నది. వీరు, వారు కాదు ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే కొరడా తప్పదని ఆ సంస్థ చర్యలే స్పష్టం చేస్తున్నాయి. వచ్చిరాగానే దూకుడును ప్రదర్శిస్తున్నది. చిన్న , పెద్దా అని లేకుండా వేగంగా చర్యలు తీసుకుంటున్నది. చెరువులు, నాళాలను ఆక్రమించినా, బఫర్ జోన్‌ను అతిక్రమించి భవనాలు కట్టినా హైడ్రా నుంచి తప్పించుకోలేరని కమిషనర్ రంగనాథ్ అంటున్నారు. ఆయన గ్రేటర్ హైదరాబాద్, హెచ్ఎండీఏ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రియల్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా, రానురాను తన విశ్వరూపాన్ని ప్రదర్శించే అవకాశం లేకపోలేదని సమాచారం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ పోలీసు అధికారుల సమన్వయంతో హైడ్రా పనిచేస్తున్నది. ఇప్పటికే గండిపేట, మణికొండ, అమీన్‌పూర్, ఉప్పల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, శాస్త్రిపురం, గురు బ్రహ్మనగర్, మదీనగూడ, గాజులరామారం తదితర ప్రాంతాల్లో హైడ్రా కొరడా ఝులిపించింది. అక్రమంగా నిర్మించిన భవనాలను ప్రత్యేకమైన భారీ యంత్రాలతో నేలమట్టం చేస్తున్నది. ఎఫ్‌టీఎల్ పరిధి దాటి చెరువుల్లో చేసిన నిర్మాణాలను కుప్పకూలుస్తున్నది. ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులను సైతం లెక్కచేయకుండా చట్టమే పరమావధిగా ముందుకు నడుస్తున్నది. అడ్డుతగిలిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మహ్మద్ మెహబిన్‌పై కేసులు పెట్టింది. తద్వారా అక్రమార్కులను వదిలేది లేదని స్పష్టం చేసింది.



శివారుల్లో..

రాజధాని శివారు ప్రాంతాల్లో గత 10 నుంచి 15 సంవత్సరాలుగా ఫాంహౌజ్ సంస్కృతి భారీగా పెరిగింది. వీటి నిర్మాణం కోసం పక్కనున్న సర్కారు భూమి, లేదా అసైన్డ్ భూములను తమలో కలిపేసుకున్న పలుకుబడి కలిగిన ఎంతో మంది పెద్దలు ఉన్నారు. అంతెందుకు శివారుల్లోని ప్రతి ఇంజినీరింగ్ కాలేజీలో అసైన్డ్ భూములను నిబంధనలకు విరుద్ధంగా కోనేసుకోవడం, ఎస్సీ, ఎస్టీలను బెదిరించడం, కొంత మొత్తం చెల్లించి కలిపేసుకోవడం జరిగాయి. ఇందులో పెద్దపెద్ద నేతల ప్రమేయం ఉందనేది కాదనలేని సత్యం. వీటిపై హైడ్రా ఏం చేస్తుందనేది వేచి చూడాల్సిందే.

జన్వాడ..

ఒకవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుకు జన్వాడలో మార్గదర్శకాలకు విరుద్ధంగా ఫాంహౌజ్ ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండించారు. తాను లీజుకు తీసుకున్నానని చెప్పారు. అయితే కేటీఆర్ భార్య శైలీమ పేరుతో ఆ ఫాంహౌజ్ ఉందనే ధృవపత్రాలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. మరోవైపు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీద విమర్శలు వచ్చాయి. దానికి ఆయన స్పందిస్తూ తన ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించలేదన్నారు .అది నా ఇల్లు కాదనీ, తన కుమారుడిదనీ, అయినా నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు కూల్చేయవచ్చని స్పష్టం చేశారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరుతో ఎమ్మెల్యే దానం నాగేందర్ అసహనానికి గురయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని చెబుతున్నారు. వీరే కాకుండా అంతర్గతంగా హైడ్రా కూల్చివేతల విషయంలో సీఎం రేవంత్‌ను కలిసేందుకు సెలబ్రిటీలు, బడా పారిశ్రామిక వేత్తలు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. సీఎం అపాయింట్‌మెంట్ కోసం ప్రతిరోజూ ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. కాగా హైడ్రా విషయంలో తామేమీ చేయలేమనే సంకేతాలను సీఎం పేషీ పంపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

ప్రత్యేక వ్యవస్థ

హైడ్రాను ప్రత్యేక వ్యవస్థగా తీర్చిదిద్దే ఆలోచనతోనే సర్కారు చట్టం చేసింది. 2500 చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పనిచేస్తున్నది. 3500 మంది సిబ్బందిని సర్కారు కేటాయించింది. 72 ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. భారీ యంత్రాలను హైడ్రాకు సమకూర్చింది. 259 మంది అధికారులు బాధ్యతల్లో ఉన్నారు. త్వరలో హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజధానితోపాటు చుట్టుతా దాదాపు 1728 చెరువులు ఉండాలి. ఇందులో 1000 చెరువులు మాయమయ్యాయి. కేవలం 700 చెరువులు మిగిలాయి. వీటిపై హైడ్రా ప్రత్యేక దృష్టిని సారించింది. నాళాలు, చెరువుల ఆక్రమణకు సంబంధించి సుప్రంకోర్టు తీర్పులు సైతం ఉన్న సంగతి తెలిసిందే. పరిపాలనా సంస్కరణలో భాగంగా రేవంత్ సర్కారు హైడ్రాను ఉనికిలోకి తెచ్చింది.

ఇబ్బందుల్లో పేద, మధ్యతరగతి

హైడ్రా లక్ష్యం సరైనదే అయినా పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర రాజధానితోపాటు శివారు ప్రాంతాల్లో ఉపాధి, ఇతర అవసరాల కోసం నగరానికి వలస వచ్చిన పేదలు, మధ్యతరగతి ప్రజలు భారీగానే ఉన్నారు. అక్కడక్కడా ఇండ్లు కట్టుకుని పనిచేసుకుంటూ బతుకు తున్నారు. ప్రస్తుతం హైడ్రా దూకుడు మూలంగా చిన్న, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతున్నది. వీరి పట్ల కఠినంగా వ్యవహరించొద్దని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు పద్మనాభయ్య సర్కారుకు విజ్ఞప్తి చేశారు. చట్టం మంచిదేననీ, అక్రమంగా వ్యవహరించిన బడా బిల్డర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల పట్ల కొరడా వేయాల్సిందేనని అంటున్నారు. చెరువులు, నాళాలు, రోడ్లను ఆక్రమించిన వారిని వదలకూడదని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుండా గతంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులిచ్చిన ఇండ్లనూ కూల్చివేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై సర్కారు అప్రమత్తంగా ఉండాలనే డిమాండ్ ముందుకు వస్తున్నది.

'ఫార్మా'లో మరో ప్రమాదం

విశాఖ కలెక్టరేట్ : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం జరిగి 48 గంటల గడవక ముందే ఇదే జిల్లాలోని పరవాడ మండలంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో మరో ప్రమాదం గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత చోటుచేసుకుంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు, విజయనగరం జిల్లాకు చెందిన ఒకరు తీవ్ర ఉన్నాయి. వారిని విశాఖలోని ఇండస్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తోటి కార్మికుల కథనం ప్రకారం... సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలోని బి-బ్లాక్ ఒకటో ఫ్లోర్‌లో ఆరు కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన రియాక్టర్ ఉంది. దీనిలోకి కెమికల్ నింపి ఛార్జింగ్ చేస్తున్నప్పుడు మ్యాన్‌హోల్ నుంచి కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించాయి. ఆ సమయంలో సి-షిఫ్టు డ్యూటీలో ఉన్న షిఫ్టు ఇన్‌ఛార్జి విజయనగరానికి చెందిన కొవ్వాడ సూర్యనారాయణ, జార్ఖండ్‌కు చెందిన హెల్పర్లు రొయా అంగారియా, వైబస్ కొరా, లాల్‌సింగ్ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కోరాకు 90 శాతం గాయాలవ్వడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వీరంతా విశాఖలోని ఇండస్ ఆస్పతిలో చికిత్స పొందుతున్నారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో ఫార్మా కార్మికులు, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ కంపెనీ ఎటువంటి భద్రతా చర్యలూ కార్మికులకు కల్పించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. పరవాడ సిఐ బాలసూర్యారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని అనకాపల్లి ఎంపీ సిఎం.రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌పి దీపిక, పెందుర్తి ఎమ్మెల్యే పంచర్ల రమేష్ బాబు పరిశీలించారు.


ఇండస్ ఆస్పత్రిలో క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న హోం మంత్రి అనిత

బాధితులకు మెరుగైన చికిత్స : హోం మంత్రి అనిత

ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తామన్నారు. పరిశ్రమల నిర్వాహకులతో, అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

సమగ్ర విచారణ జరపాలి : సీపీఐ(ఎం), సీఐటీయూ

ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వివి.శ్రీనివాస రావులతో కలిసి ఘటనాస్థలాన్ని సందర్శించారు. లోకనాథం మాట్లాడుతూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లో రెండు ఘటనలు జరిగాయంటే కంపెనీల యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయో అర్థమవుతోందని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

అమెరికా అధ్యక్ష నామినేషన్‌ను ఆమోదించిన కమలాహారిస్

వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమోక్రటిక్ పార్టీ 2024 అధ్యక్ష నామినేషన్‌ను అధికారికంగా ఆమోదించారు. వయోభారంతో వచ్చిన సమస్యల కారణంగా సతమతమ వుతున్న ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ సొంత పార్టీ నుంచి వ్యతిరేకత రావడంతో పోటీ నుంచి తప్పుకుని, కమలా హారిస్‌ను తన వారసురాలిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కమలా హారిస్ గెలుపొందితే.. అమెరికా అధ్యక్షురాలిగా ఎన్నికైన మొదటి మహిళ కానున్నారు.



చికాగోలో సోమవారం నుండి ప్రారంభమైన డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్ గురువారంతో ముగిసింది. పార్టీ ప్రతినిధులు, అధికారుల హర్షధ్వానాల మధ్య .. పార్టీ, లింగం, జాతితో సంబంధం లేకుండా ప్రతి అమెరికన్ తరపున అమెరికా అధ్యక్షురాలిగా మీ నామినేషన్‌ను తాను ఆమోదిస్తున్నానని అన్నారు. అమెరికన్లందరినీ ఏకం చేస్తానని, అమెరికా భవిష్యత్తు కోసం పోరాడతానని ప్రతిజ్ఞ చేశారు.

ఈ ఎన్నికలు.. మన దేశానికి గతంలోని ద్వేషం, విభజన యుద్ధాలను అధిగమించడానికి అమూల్యమైన, అనూహ్యమైన అవకాశాలను అందించాయని అన్నారు. ఏదైనా పార్టీ లేదా వర్గానికి చెందిన సభ్యులుగా కాకుండా అమెరికన్లుగా కొత్త మార్గాన్ని రూపొందించడానికి ఒక అవకాశమని హారిస్ అన్నారు.

తన ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. దేశాన్ని వెనక్కు తీసుకువెళ్లేందుకు యత్నిస్తున్నారని అన్నారు.

కుర్స్క్ ప్రాంతంపై ఉక్రేనియన్ దాడి 'తప్పు'

నాటో సభ్యదేశం

రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ చొరబాటును హంగేరీ ఆమోదించదు. ఎందుకంటే బుడాపెస్ట్‌లోని ప్రభుత్వం "శాంతికి అనుకూలమైనది" అని హంగేరియన్ ప్రధాన మంత్రి కార్యాలయ అధిపతి గెర్గెలీ గులియాస్ చెప్పాడు. గురువారం మీడియాతో మాట్లాడున్న సందర్భంగా కొనసాగుతున్న ఉక్రేనియన్ దాడిపై హంగేరియన్ అధికారి గులియాస్ అలా వ్యాఖ్యానించాడు. "ఉక్రెయిన్ డిఫెండింగ్ మాత్రమే కాదు, దాడి కూడా చేస్తోంది. మేము కాల్పుల విరమణ, శాంతిని కోరుకుంటున్నాము" అని గులియాస్ అన్నాడు. మాస్కో, కీవ్‌ల మధ్య వివాదం దౌత్యపరమైన పరిష్కారానికి మార్గంలో ఎటువంటి అడ్డంకినైనా హంగేరీ అంగీకరించదని ఆయన చెప్పాడు.

కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రేనియన్ చొరబాటుపై గులియాస్ ప్రకటన యూరోపియన్ యూనియన్ మరియు నాటోలోని ఇతర అధికారుల వైఖరికి పూర్తి విరుద్ధంగా ఉంది. నాటో కూటమి అగ్ర దౌత్యవేత్త, జోసెప్ బోరెల్, అతను గత వారం ఉక్రేనియన్ విదేశాంగ మంత్రి డిమిత్రి కులేబాతో సమావేశమైనప్పుడు "ఉక్రేనియన్ ప్రజల పోరాటానికి యూరోపియన్ యూనియన్ పూర్తి మద్దతును పునరుద్ఘాటించారు" అని చెప్పాడు. "ఉక్రెయిన్‌కు ఆత్మరక్షణ హక్కు ఉంది, వారు కుర్స్క్‌లో తమ ఆపరేషన్ చేయగలరని స్పష్టంగా ఉంది" అని ఫిన్నిష్ ప్రధాన మంత్రి పెట్టెరి ఓర్పో నొక్కిచెప్పాడు. అయితే ఎస్టోనియన్ ప్రధాన మంత్రి క్రిస్టెన్ మిచల్ దాడిలో పాల్గొన్న ఉక్రేనియన్ దళాలకు శుభాకాంక్షలు తెలిపాడు.

ఫిబ్రవరి 2022లో రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రతరం అయినప్పటి నుంచి హంగేరీ తటస్థ వైఖరిని అవలంబించింది. ఇది కీవ్‌కు మానవతా సహాయం అందించింది. కానీ ఆయుధాలను పంపడానికి నిరాకరించింది. ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలను తన భూభాగం ద్వారా సైనిక సామాగ్రిని రవాణా చేయడానికి లేదా ఉక్రేనియన్ దళాలకు శిక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. వాషింగ్టన్, బ్రస్సెల్స్ నుంచి బలమైన ఒత్తిడి ఉన్నప్పటికీ విక్టర్ ఓర్బన్ ప్రభుత్వం యూరోపియన్ యూనియన్ ఆంక్షలను విమర్శించింది. అవి రష్యా కంటే కూటమిని ఎక్కువగా దెబ్బతీశాయని విక్టర్ ఓర్బన్ వాదించాడు. మాస్కో వివాదం అంతటా కీవ్‌తో సంభాషణకు సంసిద్ధతను పదేపదే వినిపించింది. అయితే, కుర్స్క్ ప్రాంతంలోకి చొరబాటు ప్రారంభించిన కొద్దిసేపటికే ఉక్రెయిన్‌తో చర్చల గురించి మాట్లాడలేమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నొక్కి చెప్పాడు.



ఆగస్టు 6న కుర్స్క్ ప్రాంతంలో చొరబాటు ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ ఇప్పటికే 4,700 మంది సైనికులను, 68 ట్యాంకులు, 53 సాయుధ సిబ్బంది క్యారియర్‌లతో సహా అనేక వందల యూనిట్ల సైనిక పరికరాలను కోల్పోయిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది.

ఈజిప్ట్ హమాస్-ఇజ్రాయిల్ కాల్పుల విరమణ చర్చల కొత్త రౌండ్‌ను నిర్వహిస్తోంది

రాయిటర్స్

గాజా కాల్పుల విరమణ ప్రతిపాదనపై చర్చల కోసం ఈజిప్ట్ అమెరికా, ఇజ్రాయిల్ ప్రతినిధులకు ఆతిథ్యం ఇస్తోందని రాయిటర్స్ గురువారం నివేదించింది. గాజాలో పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్‌ను నిర్మూలించేందుకు ఇజ్రాయిల్ అక్టోబర్ నుంచి పోరాడుతోంది. చర్చలు గురువారంనాడు ఈజిప్ట్ రాజధాని కైరోలో ప్రారంభమయ్యాయి. మే నుంచి ఇజ్రాయిల్ దళాలు ఆక్రమించిన గాజాతో ఈజిప్ట్ సరిహద్దు వెంబడి భద్రత కల్పించే ప్రణాళికలపై అధికారులు రాజీ కోరుతున్నారు. గాజా రెండు ఈజిప్టు భద్రతా వనరులను ఉదహరించింది. "తాకట్టు మార్పిడి ఒప్పందం కోసం చర్చలను కొనసాగించే లక్ష్యంతో ఇజ్రాయిల్ భద్రతా ప్రతినిధి బృందం కైరోకు చేరుకుంది" అని ఇజ్రాయిల్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్ కాన్ కూడా నివేదించింది.

అక్టోబర్‌లో దక్షిణ ఇజ్రాయిల్‌లోకి హమాస్ ఆకస్మిక చొరబాటును ప్రారంభించిన తర్వాత శత్రుత్వాలు చెలరేగాయి. ఆ ఘర్షణలో దాదాపు 1,200 మంది ఇజ్రాయిలీ పౌరులు మరణించారు. హమాస్ మిలిటెంట్లు మరో 200 మందిని బందీలుగా పట్టుకున్నారు. పాలస్తీనా ఆరోగ్య అధికారులు ప్రకారం గాజాలో ఇజ్రాయిల్ సైన్యం క్రూరమైన ప్రతిస్పందన ఫలితంగా 40,000 మందికి పైగా పాలస్తీనా ప్రజలు మరణించారు. 92,000 మందికి పైగా గాయపడ్డారు. పోరాడుతున్న వర్గాలను ఒక సంధి ఒప్పందానికి తీసుకు రావడానికి, ఇజ్రాయిల్ బందీలు, పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి చర్చలలో ఈజిప్టు, యునైటెడ్ స్టేట్స్, ఖతార్‌లతో పాటు నెలల తరబడి మధ్యవర్తిగా పనిచేసింది.



గత వారం ఖతార్ రాజధాని దోహాలో చర్చలు ముగిసిన తర్వాత కొత్త రౌండ్ సమావేశాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయి. ఇక్కడ అమెరికా పది నెలల సంఘర్షణను ముగించడానికి "చివరి వంతెన ప్రతిపాదన" అని పిలిచింది. పశ్చిమ జెరూసలేంలో సోమవారం ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో గంటల తరబడి చర్చలు జరిపిన తర్వాత ఇజ్రాయిల్ నాయకుడు ఈ ప్రతిపాదనను ఆమోదించినట్లు విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ప్రకటించాడు. చర్చలకు హాజరుకాని హమాస్, "నెట్జారిమ్ జంక్షన్, రఫా క్రాసింగ్, ఫిలడెల్ఫీ కారిడార్ ఆక్రమణను కొనసాగించాలని అతని పట్టుదలతో సహా" నెతన్యాహు షరతులకు అనుగుణంగా ఉందని పేర్కొంటూ ప్రణాళికను తిరస్కరించింది.

ఈజిప్ట్, గాజాలను కలిపే ఫిలడెల్ఫీ కారిడార్ నుంచి ఇజ్రాయిల్ దళాలు ఉపసంహరించుకోవాలని కైరో, హమాస్ డిమాండ్ చేస్తున్నాయి. ఇజ్రాయిల్ ఉత్తర ఆఫ్రికా దేశం నుంచి ఆయుధాలను అక్రమంగా రవాణా చేయడానికి మిలిటెంట్ గ్రూప్ ఉపయోగిస్తుందని పేర్కొన్న కీలక మార్గం. ముట్టడి చేయబడిన పాలస్తీనియన్ గాజా ఎన్‌క్లేవ్‌లోకి మానవతా సహాయం అందించటానికి ఇది ఒక ప్రధాన ప్రవేశ స్థానం. స్మగ్లింగ్ మార్గాలను మూసివేసినట్టు ఈజిప్టు ప్రభుత్వం చెబుతోంది. అయితే నెతన్యాహు అక్కడ దళాలను కొనసాగించాలని పట్టుపడుతున్నాడు. శాంతి చర్చలలో పాల్గొన్న ఒక అనామక దౌత్యవేత్తను ఉదహరిస్తూ, మధ్యవర్తులు "నెతన్యాహుపై ఒత్తిడి తీసుకువస్తేనే ఒక ఒప్పందానికి రావటానికి కుదురు తుందని గురువారం ఆలస్యంగా కాన్ న్యూస్ పేర్కొంది.